చెరకు ఏండు మెషినరి
కొరకు మమ్ము సంప్రదింపుడు.
రాం నారాయణ్ బెనర్జీ అండ్ సన్
సోల్ ప్రొప్రయిటర్లు:
ప్రమదన్ మోహన్ బెనర్జీ ఫ్యాక్టరీ
సదానంద బెనర్జీ అండ్ బ్రదర్స్,
43, మదుసూదన్ సాల్ స్ట్రీట్, హౌరా.
చెరకు గడలు, సింపుల్ మెషినరీ,
వాటి భాగములు తయారుచేయు పేరొందిన
ప్రథమ సంస్థ.
బయటి ఆర్డర్లు శీఘ్రముగాను శ్రద్ధగాను
గమనింపబడును.

ఆంధ్రపత్రిక

జి. జి. టి. పరికరాలు
యింజనీరింగ్ పరికరాలు
బాల్ బేరింగ్ డ్రిల్లు,
టాపులు, డైస్, ఎమరీగుడ్డ
నగైరాలు దొరకును.
జాబులు ఇంగ్లీషులో వ్రాయగలెను.
PARAMOUNT TOOLS Co
3, Narayan Dhuru Cross Lane,
Bombay 5.

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 276 SATURDAY 8th JANUARY 1949 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

కాశ్మీర్‌లో జనవాక్యనిర్ధారణకు సమితి ఉపసంఘం కొత్తప్రతిపాదనలు

బర్మా స్వాతంత్ర్యోత్సవసందర్భమున న్యూఢిల్లీలోని బర్మా రాయబారి చేసిన విందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు హాజరైరి. రాష్ట్రపతికి బర్మా రాయబారి స్వాగతం ఇస్తున్నారు.

అందరికీ విశ్వాసపాత్రుడైన ప్రముఖుని జనవాక్య నిర్ణాయకునిగా నియామకం

సంస్థానంలో శాంతి ఏర్పడిన తరువాత అనవసరమైన భారతసేనల ఉపసంహారం

న్యూఢిల్లీ, జనవరి 6: కాశ్మీర్‌లో జనవాక్య నిర్ధారణను "నిర్పక్షపాతంగానూ, నిర్బంధరహితంగానూ జరపజానికి" ఐక్య రాజ్య సమితి కమీషన్ చేసిన ప్రతిపాదనలు లేక్‌సక్సెస్, ఢిల్లీ, కరాచీలలో నేడు ఏకకాలంలో విడుదల చేయబడినవి. (ఈ ప్రతిపాదనలను ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వములు ఆమోదించిననాడే, ఈ ఆమోదం ఫలితంగా కాశ్మీర్ యుద్ధం ఆగిపోయిందనే పాఠకులు ఎరుగుదురు.)

ఆగస్టు 13 వ తేదీ తీర్మానానికి లోబడి, దానికి అనుబంధంగానే ఈ ప్రతిపాదనలు చేయబడినవి. అంతర్జాతీయంగా పేరు ప్రతిష్ఠలుండి అందరికీ విశ్వాసపాత్రుడైన ఒక వ్యక్తిని జనవాక్యనిర్ణాయకునిగా నియమించడం అవుతుంది.

ఆగస్టు తీర్మానంలోని మొదటి రెండుభాగాలు అమలుజరిగి సంస్థానంలో సంపూర్ణంగా శాంతి నెలకొన్న తర్వాత, ఇండియా ప్రభుత్వముయొక్క సైన్యాలను సంస్థాన ప్రభుత్వంయొక్క సైన్యాలను ఎక్కడికి ఏ విధంగా ఉపసంహరించి ఉంచవలెనో నిర్ణయించడం అవుతుంది. కాశ్మీర్ కమీషన్ ఇండియా ప్రభుత్వంతో సంప్రతించే ఈ కార్యక్రమం అంతా నిర్ణయించ గలదు.

కాందిశీకుల పునరాగమనమునకు సౌకర్యాలు కల్పించే నిమిత్తం ఇండియాతరఫున ఒక సంఘమును పాకిస్థాన్ తరఫున ఒక సంఘమును నియమించడం అవుతుంది. జనవాక్య నిర్ధారణకు సంబంధించిన విగతావివరణలు అన్నీ ఆగస్టు తీర్మానంలోని 3 వ భాగాన్ని అనుసరించి ఉభయ దేశాల ప్రభుత్వాలతోను చర్చించినమీద ట నిర్ణయించడం అవుతుంది.

పూర్తిపాఠం

కాశ్మీర్ కమీషన్ నేడీ ప్రకటనను విడుదల చేసినది. కమీషన్ లేక్‌సక్సెస్‌లో జనవరి 5 వ తేదీన సమావేశమైనచేసిన తీర్మానం కూడా ఒకటి ఈ ప్రకటలో పొందుపరచబడెను:—

జమ్మూ కాశ్మీర్ సంస్థానంలో జనవాక్య నిర్ధారణ జరుగుటకు కమీషన్ చేసిన ప్రతిపాదనలను తాము ఆమోదించు

(4-వ పేజీ చూడుడు)

అధికార పత్రములల్లో బిరుదులు ఉండరాదు

సర్దారు పటేలు ఆదేశము

న్యూఢిల్లీ, జనవరి 7: అధికార పత్రములయందు పేర్కొనబడు భారతీయుల నామములవంట బిరుదనామములు చేర్చబడరాదని ఇండియా హోంమంత్రి సర్దార్ వల్లభాయి పటేలు వివిధ ప్రభుత్వ శాఖలకు తాఖీదులు పంపినట్లు తెలియుచున్నది.

బిరుదనామములు విసర్జించ నవసరములేదు గాని, వానిని అధికార పత్రములందు ఉదహరించుట మాత్రము ఇకమీద జరుగరాదని తాఖీదులలోనున్నదట. (యు. ప్రె.)

రాయలసీమకిచ్చిన వాగ్దానాల పాలనకు రాజ్యాంగం అవకాశ మివ్వాలి

పరిషత్తులో పట్టాభి, రంగాగార్ల హెచ్చరిక

శాసనసభల్లో ప్రాంతీయ ప్రాతినిధ్యసూత్రానికి వీలుగా నిబంధన ఉండాలని సూచన

ఢిల్లీ, జనవరి 7: నూతన రాజ్యాంగ విధానములో రాష్ట్రీయ అసెంబ్లీ సభలకు పేర్వేరు నియోజకవర్గములనుండి ఎన్నుకోబడవలసిన ప్రతినిధుల సంఖ్య ఆయా ప్రాంతముల జనసంఖ్య ప్రమాణమునుబట్టి సర్వత్ర ఒకరీతిమీదనే ఉండవలెనని కోరుచు శివన్లాలుపర్సేనాగారు ఒక సవరణ తీర్మానమును నేడు రాజ్యాంగపరిషత్తులో ప్రతిపాదించిరి. కేంద్ర అసెంబ్లీ సభకు యీ సూత్రము ననుసరించియే ప్రాతినిధ్యముండవలెననీ నూతన రాజ్యాంగములోని 5 (సి) 67 నిబంధనయందు నిర్వచింపబడెను. కనుక ఆసూత్రమునే రాష్ట్రీయ అసెంబ్లీల విషయములో కూడా వర్తింపజేయవలెనని శివన్లాలు సర్సేనాగారు కోరిరి. ఈ సవరణ తీర్మానమును పరిషత్తులోని ఆంధ్రప్రముఖులు ప్రతిఘటించిరి. ఆంధ్రదేశంలోని ఉత్తర సర్కారులయందున్న జనసంఖ్యలో సగముమంది మాత్రమే రాయలసీమ జిల్లాలయందు కలదు. కాని రాయలసీమ తరఫున 5 గురు ప్రతినిధులు ఎన్నుకోబడితే సర్కారుల తరఫున 6 గురు ఎన్నుకోబడవలెనను టు రేషరతు సర్కారులవారికి రాయలసీమవారికి యిదివరలో పరస్పరము అంగీకరింపబడియున్నది. జనసంఖ్య ప్రమాణ ప్రాతినిధ్యసూత్రము వైజెప్పిన ఒడంబడికను భంగపరచును.

ఈ ప్రాతినిధ్య సూత్రమును సమ్మతమైన రీతిగా ఎట్లు నిర్వచించవలెనో ఆలోచించుటకై సభ్యులకు వ్యవధినొసంగు నిమిత్తము యీ నిబంధనను గూర్చిన చర్చ ప్రస్తుతము నిలిపివేసి ఇంకొకప్పుడు చేయవచ్చునని నాయిదా వేయబడెను.

ఈ చర్చలో ప్రొఫెసరు రంగాగారు సాల్గొనుచు యిట్లుపన్యసించిరి.

జనసంఖ్యా ప్రమాణమును బట్టియే సర్వత్ర ప్రతినిధుల సంఖ్యకూడా నిర్ణయింపబడవలెను. కాని, కొన్ని ప్రత్యేక ప్రాంతములు మాత్రము ఆర్థికరీతిగాను, సాంఘికంగాను వెనుకబడి యుండుటవల్లనే అట్టి ప్రాంతములకు మాత్రము ప్రత్యేక ప్రాతినిధ్య ప్రమాణములను నిర్ణయించవచ్చును. ఈ ప్రత్యేక సౌకర్యము మతాభిమానముల మూలముగా కోరబడుచున్నది కాదు. ఇందుకు ఉదాహరణముగా ఆంధ్రదేశములోని రాయలసీమ కలదు. రాయలసీమ జిల్లాలు వెనుకబడియుండుటవల్ల ఆ జిల్లాలకు యెక్కువ ప్రాతినిధ్యము శాసనసభలలో ఉండవలెనని ఆంధ్రులందరును ఇదివరలో అంగీకరించి యుండిరి. ఇది యీ సభవారికి కొంత చికాకు కలిగించవచ్చును. కాని

(5 వ పేజి చూడుడు)

చైనా ప్రభుత్వమును రక్షింపవలయును

బుల్లిట్ హెచ్చరిక

షాంఘై, జనవరి 6: చైనాలో కాంట్రరివల్లవులు నేలపాలైనవి; బైవాన్ రాజధానిగా క్రొత్తప్రభుత్వమేర్పడనున్నదనువార్తనువిని. ప్రజలు ఆందోళనచెందుచున్నారు.

జాతీయ ప్రభుత్వమునకు యుద్ధ సహాయములను యథాప్రకారము చేయుచుండవలయునని కోరుచూ, అందుకు మించుకలె పారొగ్మాజా దీనిని అమెరికావారికి సాకాకేంద్రముగా సంక్రమింపజేయుదునని, చియాంగ్ కైషేక్ అమెరికావారితో జేరముపెట్టినట్లు చోకియోనుండి వచ్చిన ఒక రహస్యవార్తవల్ల తెలియుచున్నది.

యుద్ధ బాధలతో విసుగుచెందియున్న చైనా ప్రజలు కమ్యూనిస్టులతో రాజీజరుగుటను వాంఛించుచున్నారనుట స్పష్టము.

వెంటనే చైనాప్రభుత్వమును రక్షించుటకు పూనుకొనవలయునని కేవల ఆర్థిక సహాయమును పంపుటయే గాక, కమ్యూనిస్టులపై పోరాటమును నడిపించుటకు అమెరికా సేనానాయకు ప్రముఖులలో నొకరిని పంపవలయునని, ప్రసిద్ధ అమెరికన్ రాజకీయవేత్త విలియం సి. బుల్లిట్ తనప్రభుత్వమును హెచ్చరించుచున్నాడు.

బుల్లిట్‌గారు లోగడ రష్యా, ఫ్రాన్సులలో అమెరికా రాయబారిగా పనిచేసియున్నాడు. ఇందుకు సంబంధించినట్లు "మార్షల్ సహాయ పర్యవేక్షణ సంఘమువారు యీయనను చైనాకు పంపియున్నారు.

"వెంటనే తీవ్రమైన చర్యలు తీసుకొనవలసిన అవసరమున్నదని తెల్పుచున్నాను. ఇప్పటికే చాల అభివృద్ధి జరిగినది. కాని ఇప్పటికైనను చేయిమించి పోలేదు. దక్షిణచైనా కమ్యూనిస్టులకు చేజిక్కిన యెడల, వారు ఇండోచైనా, సయాం, బర్మా, మలయాలను ఏకము చేసుకొనుట కెంతోసేపుపట్టదు. అటుపైని ఇండోనీషియా ఇండియాలు కూడ వారికి తేలికగా కైవసమై పోగలవు.

ప్రభుత్వమునకు 250,000 బలమున్నది కాని క్రమమైన సర్వకులలో సరుకమును నడిపించగల చేతులు మాత్రము కొరవడియున్నవి. అట్టివారు లభించిన 20 లక్షలకు మించని కమ్యూనిస్టు సేనలతో తలపడుట కష్టసాధ్యమైన పనిగాదు.

చైనా యుద్ధగమనమును తిరుగ దోడుటకు కేవల ఆర్థిక సహాయమూ ఆయుధ సహాయమూ జాలదు. యుద్ధగమనమును శాస్త్రీయ పద్ధతులపై నిర్వహించ గల సమర్థుడైన అమెరికన్ సేనానిని ఒకరిని పంపి, యుద్ధగతిని అమెరికావారే స్వయముగా నడిపింపవలయునని.

"ఆర్థిక సహాయమూ, ఆయుధ సహాయమూ కమ్యూనిస్టు ఖైదీయముల లోకొంత కాలవిలంబనము కలుగుటకు మాత్రమే అర్థమగుచున్నాని. వారి పురోగమనమును ఆపలేవు.

"నా జాతి చరిత్రలో నూతనమైన సంక్షోభమైన పరిణామదశయం దున్నామని గ్రహింపవలసియున్నది. నేడు ఎట్టి లోపటకును వేసినా, ప్రమాదకరమైన దుష్ఫలితములు రాగలవు ఇందువలన చైనా స్వాతంత్ర్యము అపహరింపబడటయే గాదు. అమెరికా స్వాతంత్ర్యము కూడ ముప్పు వాటిల్లగలదు.

బుల్లిట్ యీ నివేదిక అమెరికన్ ప్రభుత్వమునకు సంపిన తరువాత పత్రికావిలేఖరులతో ప్రసంగించుచూ, "ఒక 600 మంది సైనికాధికారులు పరిహరించి, ఒక ప్రధాన సేనాని ఇచ్చుటకు పంపవలసియున్నది. జనరల్ మాక్‌ఆర్థర్ ను కార్యమునకు సమర్థుని నేను తలంచుచున్నాను.

నెగెవ్‌లో యుద్ధవిరమణ

వెంటనే సంధిసంప్రతింపు లారంభించుటకు ఈజిప్టు, ఇజ్రాయిల్ సమ్మతి

లండను, జనవరి 7: నేటి మధ్యాహ్నమునుండియు పాలస్తీనా యుద్ధమును విరమించి, వెంటనే సంధిసంప్రతింపులు జరుపుటకు ఇజ్రాయిలు, ఈజిప్టు ప్రభుత్వాలు సమ్మతించినట్లు లేక్‌సక్సెసులోని ఐక్య రాజ్యసమితి అధికారి ప్రకటించెను.

ఈప్రకటన జరుగక పూర్వము, ఈజిప్టులో ఇజ్రాయిలు సేనలు యుద్ధవ్యూహములు సాగించుచున్నట్లు బ్రిటిష్ విదేశాంగశాఖవారుగనూ, నెగెవ్ ఎడారిలో యుద్ధము తీవ్రముగా జరుగుచున్నట్లు టెల్ అవీవులోని యూనుసైంకాధికారియు తెలిపిరి. గతరాత్రి ఈజిప్టును యుద్ధశాఖా ప్రతినిధి యూనుసైన్యములకును యుద్ధవాహనములకును తీవ్రమైన నష్టము కలిగినట్లు చెప్పెను. కాని యుద్ధవిరమణ గురించి ఏ మీ చెప్పలేదు.

పాలస్తీనాలో తాత్కాలిక మధ్యవర్తిగానున్న డా॥ రాల్ఫ్ బంచ్ యుద్ధవిరమణ వార్తలిచ్చి, ఈశాంతిసంప్రతింపులవల్ల పాలస్తీనాలో శాశ్వతశాంతి చేకూరగలేనని భావించుచున్నాడు.

శాంతిసంప్రతింపులు జరుగుస్థలము నిర్ణయించబడలేదు.

యుద్ధవిరమణ సూచన కయిరోలోపుట్టి అక్కడి ఐక్యరాజ్యసమితి ప్రతినిధి ద్వారా డా॥ రాల్ఫ్ బంచ్‌కి అందజేయబడి, ఆయనద్వారా ఇజ్రాయిలు ప్రభుత్వమునకు చేరి వారి ఆమోదమును పొందినట్లు లేక్‌సక్సెస్‌లో ఒకగమ చెప్పిరి.

వారము క్రిందట ఈజిప్టుపై రాడిచేసిన ఇజ్రాయిలీ సైన్యములలో అధికభాగము నష్టపరిగిపోయినను, ఈజిప్టు పరిహద్దులోపల పరిహద్దుకు అయిదుమైళ్ల దూరములో స్థావరము నిర్మించిన బ్రిటిషు విదేశాంగ శాఖాధికారి ఒకడు చెప్పెను.

జెకోస్లొవాకియా ప్రభుత్వ ఛార్టరిలనుండి 40 యుద్ధవిమానాలు ఇజ్రాయిలుకు చేరినట్లునూ, వారము నకు 80 టన్నుల యుద్ధసామగ్రి జెకోస్లొవాకియా నుండి అమెరికాలో తయారైన విమానములపై పాలస్తీనా చేరుచున్నట్లునూ బ్రిటిషు విదేశాంగ శాఖవారు చెప్పిరి.

ట్రాన్స్‌జోర్డనులోని అకాబా సముద్రతీరమున నున్న అకాబా రేవును రక్షించుటకు బ్రిటిషు సేనలు పోవుచున్నట్లు లం

(5 వ పేజి చూడుడు)

భారత సైనికోద్యోగుల మార్పు

15-వ తేదీన నూతన సర్వసేనాని పదవీ స్వీకారం

న్యూఢిల్లీ, జనవరి 6: లెఫ్టినెంట్ జనరల్ కె. యం. కరియప్ప జనవరి 15 వ తేదీన, భారత సర్వసేనానిపదవిని స్వీకరించును.

కరియప్పస్థానాన్ని, వెస్టర్న్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ పదవిని తాత్కాలికముగా లెఫ్టినెంట్ జనరల్ యస్. యం. శ్రీనాగేష్ నిర్వహించును.

యు. పి. ప్రాంతమున జి. ఒ. సి. గా ఉన్న మేజర్ యల్. అటాల్, భారతసైనిక ప్రధాన కార్యాలయమునకు తాత్కాలికముగా అడ్జుటెంట్ జనరల్‌గా వ్యవహరించును.

ఇండోనీషియా, కాశ్మీర్ సమస్యలపై కాంగ్రెస్ కార్యవర్గం చర్చలు

ఆదివారం సమావేశపు కార్యక్రమ వివరాలు

న్యూఢిల్లీ, జనవరి 6: జనవరి 9 వ తేదీన సర్దార్ పటేల్ భవనములో కాంగ్రెసు కార్యవర్గం సమావేశమైనప్పుడు కాశ్మీర్ యుద్ధ విరమణ, ఇండోనేషియాలో డచ్చి దురాక్రమణ, దక్షిణాఫ్రికా భారతీయుల పరిస్థితి, తిరిగి రాజకీయ కార్యక్రమమును ప్రారంభించుటకు హిందూ మహాసభ చేసిన నిర్ణయం-అను నాలుగు ముఖ్యాంశాలపై చర్చించ గలదని తెలుస్తున్నది. గత జయపూర్ కాంగ్రెస్ సమావేశంలో కాలవ్యవధి లేనందున ప్రతిపాదించకుండా విడిచిపెట్టిన అనధికార తీర్మానాలను ఈ సమావేశం చర్చిస్తుంది. ఈ మిగిలిపోయిన అనధికార తీర్మానాలు 150 వరకూ ఉన్నవి.

కార్యవర్గం చేశంలోని రాజకీయ వాతావరణమును గురించి చర్చ జరుగును. వచ్చేసారి అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశం ఎక్కడ జరుపవలసినది అన్న అంశముపై కూడా ఈ సమావేశము చర్చించును. భారత రాజ్యాంగ సభ త్వరలో ఒడ్డబోను గురించి చర్చించనున్నది. కనుక, ద్రవ్యోల్బణ, పరులు పెరిగిపోవుట మొదలైన సమస్యలను కూడా కార్యవర్గం చర్చించ వచ్చునని తెలుస్తున్నది. (యు. ప్రె.)

ఆచార్యరంగా ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 6: "కాంగ్రెసు నూతన కార్యవర్గంలో దేశములోని వివిధ వర్గములకు ప్రాతినిధ్యమివ్వబడినది. ఈ

(5 వ పేజి చూడుడు)

హాలెండ్ - భారతప్రభుత్వాల రాజ్యాంగ సంబంధాలు

తెగతెంపుల విషయమై బ్రిటన్, అమెరికాలతో అధినివేశ ప్రభుత్వ సంప్రతింపులు

లండన్, జనవరి 6: భారత ప్రభుత్వం డచ్చివారితో రాజకీయ సంబంధాలను తెగతెంచుకోనలెనని ఆలోచిస్తున్నదని లండన్‌లో భారత హైకమిషనర్ వి. కె. కృష్ణ మీనన్ బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్‌కు తెలియజేసెనని లండన్‌లో ఒక వార్త వ్యాపించి ఉన్నది. వాషింగ్టన్‌లోని భారత రాయబారి ఇదేఅంశమును అమెరికా ప్రభుత్వమునకు తెలియజేసెనని కూడా వార్తలు ప్రచారంలో ఉన్నవి.

అయితే ఇండియా హాలండుతో రాజకీయ సంబంధాలను తెంచివేసుకొనుటకు అమెరికా, బ్రిటన్‌లు ఆమోదించవనీ, భద్రతామండలిలో ఇండోనీషియా వ్యవహారం తేలేవరకు వేచిఉండి జాగ్రత్తను ప్రదర్శించ వలసినదని అవి ఇండియాకు సూచించగలవనీ తెలుస్తున్నది. ఢిల్లీలో జరుగనున్న ఆసియాదేశాలన్నీ హాలండుతో రాజకీయ సంబంధాలు తెగతెంచుకోవలసినదని ఇండియా ప్రతిపాదించగలదని స్థానిక భారతీయులు భావిస్తున్నారు.

మాంచెస్టర్ గార్డియన్ విలేఖరి వ్యాఖ్య

లండన్, జనవరి 6: డచ్చివారు ఇండోనీషియాలో తీసుకున్న చర్య పరిణామంగా వెదర్లాండ్సుతో తమ కున్న రాజకీయ సంబంధాలను విచ్ఛిన్నం చేసుకోవలసిన సమయాన్ని భారత ప్రభుత్వం సరిగ్గా నిర్ణయిస్తున్నదని వాషింగ్టన్‌లోని భారత రాయబారి, సర్ బెనెగల్ రామారావు గారు

(5-వ పేజీ చూడుడు)

పశ్చిమ యూరప్‌కు సైనికసహాయం

ట్రూమన్‌కు, కెన్నెత్ రాయల్ శిఫార్సులు

వాషింగ్టన్, జనవరి 6: పశ్చిమ యూరోపియన్ రాజ్యములకు తగినంతగా సైనిక సామగ్రిని సరఫరాచేసి వాటిని బలపర్చగల సైన్యరాజ్యములుగా తయారుచేయవలెనని నూచించూ అమెరికన్ సైనికశాఖాకార్యదర్శి కెన్నెత్ రాయల్, ట్రూమన్ అధ్యక్షునికి శిఫారసులు పంపినట్లు నిన్న తెలియవచ్చెను. రాయల్ యీ మధ్య పశ్చిమయూరప్‌లోని వివిధదేశములను సందర్శించివచ్చెను.

ట్రాన్స్‌జోర్డాన్‌కు బ్రిటన్ సహాయం

ఆయుధాల రవాణాపై ఆంక్ష అరబ్ రాజ్యాలకు హానికరంగా పరిణమించినదని ఆరోపణ

లండన్, జనవరి 6: ట్రాన్స్‌జోర్డాన్‌లో ఉన్న అకాబా అను రేవుపట్టణమును రక్షించుటకై బ్రిటిష్ సేనలు కదలి వెళ్లుచున్నవనీ, ట్రాన్స్‌జోర్డాన్‌లోని రాయల్ వైమానికదళములసంఖ్య వృద్ధి చేయబడెననీ విశ్వసనీయముగా తెలియుచున్నది; అయితే ఈ వార్త అధికారరీత్యా ఇంకనూ ధృవపడలేదు.

ఇజ్రాయిల్ సేనలు ఈజిప్టు సరిహద్దులలోకి చొచ్చుకొని వచ్చినవని గత వారం వర్తమానం తెలియగానే సూయెజ్ కాలవ ప్రాంతంలో విడిసియున్న బ్రిటిష్ సైన్యములన్నీటికి అప్రమత్తంగా ఉండవలసిందని హెచ్చరిక చేయడం అయినది. ఇజ్రాయిల్ పొరుగున ఉన్న అరబ్ రాజ్యాల భూభాగములను ఆక్రమించుకోవాలని ఇజ్రాయిల్లు ప్రయత్నిస్తూ ఉండేయెడల బ్రిటన్ చాలా తీవ్రమైన పరిస్థితి నే ఎదుర్కొనవలసివస్తుందనీ ఎందుచేతనగా, ఈజిప్టు ట్రాన్స్‌జోర్డాన్‌లతో బ్రిటన్ రక్షణ ఒడంబడికలు చేసుకున్నది. బ్రిటన్ యీ 2 రాజ్యాలకు సైనిక సహాయం విధిగా చేయవలసి రావచ్చును. ఆయుధాలు పంపైన చేయరాదన్న ఆంక్ష ఉభయ పక్షాలకు వర్తించవలసింది-ఒక్క అరబ్ రాజ్యములకు మాత్రమే వర్తింపజేయబడుచున్నది.

(5 వ పేజి చూడుడు)

శ్రీ ఆనందభవన్
నెం. 16 ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.
కాఫీ & భోజన హోటల్
పరిశుభ్రమైన, దివ్యమైన భోజనము.
ఉ॥ 10 నుండి మ॥ 2 గం॥ లు సా॥ 6 నుండి రా॥ 9 గం॥ వరకు.
రుచిగల మిఠాయి, కారపుదినుసులు, ఇడ్లీ, వడలు, దోశెలు, పూరీలు, చపాతి, కాఫీ, టీ, కూల్ డ్రింకులు దొరకును. ఒకసారి చూచినచో మీకే తెలియగలదు.

నోటీసు

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్ అట్టిపెట్టి ఒరిజినల్ సివిల్ జూరిస్ డిక్షన్. సీ. సీ. నెం 421 ఆఫ్ 1948.

1913 సంవత్సరపు VII-వ ఇండియన్ కంపెనీస్ అక్టు విషయములోను, జమ్మూమరియు కాశ్మీరులోని ప్రాన్స్ బోర్డు లిమిటెడ్ కంపెనీలోను

పిటిషనర్: జి. ఆర్. కృష్ణా రెడ్డి.

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, పైపేర్కొన్న కంపెనీని క్లోజింగ్ ఆఫ్ చేయుటకు 1913 ఇండియన్ కంపెనీస్ అక్టు 196-వ సెక్షను క్రింద 15-12-1948 తేదీన నడచిన కంపెనీ కంట్రిబ్యూటరీ అయిన పిటిషనరు ఒక పిటిషను దాఖలుచేయుటకు సదరు పిటిషను 24-1-1949 తేదీన ఛేంబర్సులో కోర్టును జరుపు జస్టిస్ గారి యెదుట విచారింపబడుటకు డైరెక్టు కాబడియున్నది. పిటిషనులో కోరబడిన రీతిగా ఉత్తరువు చేయుటనురించి ఎవరైనా బలపరచదలచిగాని ప్రతిఘటించదలచిగాని యున్నయెడల, వారు విచారణ సమయమున స్వయముగా గాని అడ్వకేటు ద్వారా గాని హాజరుకావలెను. పిటిషను కాపీ కావలసియున్న వారు చెల్లు సంతకము చారుచున్న నిక్షేపరుసుము నిచ్చి పొందవచ్చును.

వి. ఆర్. నారాయణన్ & ఎం. వి. సుబ్రహ్మణ్యన్, పిటిషను తరఫు అడ్వకేట్లు. మద్రాసు. 1. సూర్యా లేన్, పార్కు టౌన్, మద్రాసు.

దాఖలు: సదరు పిటిషను విచారణసమయమున హాజరుకాదలచియున్నవారు, తమట్లు చేయదలచినట్లు పైన తెలిపిన అడ్వకేటుగారికి ఒక నోటీసు అందజేయవలెను. లేదా పోస్టులో పంపవలెను సదరు నోటీసులో, హాజరు కాదలచి యున్నవారి పేరు, అడ్రసు. ఫరంగా అయినచో, ఫరంపేరు అడ్రసు వ్రాసి వారు గాని ఫరంగానివారి అడ్వకేటు గాని సంతకముచేసి సదరు నోటీసు పైన తెలిపిన అడ్వకేటుగారికి 23-1-1949 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు మించకుండ చేరునట్లు అందజేయవలెను. లేదా పోస్టులో పంపవలెను.

ప్రకటన

త్రూప్పు గోదావరి జిల్లా పెద్దాపురం తాలూకా పెద్దనాపల్లి గ్రామములో తిరుపతి దేవస్థానమునకు చెందిన 24-25 యకరములు పల్లం భూమియున్నూ, 80-00 యకరముల మెరక భూమియున్నూ 1359 ఫసలి మొదలు 1361 ఫసలీవరకు అనగా 1-7-49 మొదలు 30-6-52 వరకు 3 ఫసలీలకు సాగుచేయు నిమిత్తము దేవస్థానము తీర్మానించారు. 26-1-49 తేదీన పెద్దాపాపల్లి గ్రామములో మధ్యాహ్నము 3 గంటలకు వేలము వేయుదురు. పైభూములపై పల్లం భూములలో 1/3 వంతు మాత్రము చెరుకుసైరు చేసుకోవచ్చును. అందుకు కేటు అనునట్లు సదరు 1/3 వంతు పల్లంభూమికే వేలం పైకం చెల్లించిన వెంటనే వేలం దారుకు స్వాధీనపెట్టబడును. వేలములో పాల్గొనదలచువారు పైకోజను రూ 100/- దరఖాస్తు చెల్లించి పాట పాడవచ్చును. వేలం వివరములు వేలం కాలమందు చదివి వినిపించబడును.

(సం) .....
కమీషనరు తరఫున.

అలెన్‌బరీస్‌వారి సుప్రసిద్ధమగు ఔషధములు ఇచ్చట గలవు—

కాని

అవి యింకా లభించుటలేదు

మా రాబోవుదినములు సాధ్యమైనంత త్వరలో విరివిగా సప్లయిచేయుటకు బాగా ప్రయత్నించుచున్నాము. అంతవరకు, అలెన్‌బరీస్ ఔషధములను అడుగుడు. అదృష్ట వశమున లభించినచో, అందరికి విరివిగా దొరుకునంతవరకు జాగ్రత్తగా వాడుకొనుడు

Allenburys

అలెన్ & బరీస్ లిమిటెడ్, లిస్టెన్ హాలిబొరేంజ్, బైనిల్ అమూరా ఇంప్రెస్సు - ఆముదము.

అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్. (లండన్‌లో స్థాపించబడినది.) క్లైవ్ బిల్డింగ్స్, కలకత్తా.

ఫిరోజ్ బిల్డింగ్స్, సర్ఫిరోజ్‌షా మెహతారోడ్. బొంబాయి.

నిప్పుపెట్టెలు

రెండువేల గ్రోసులకు తక్కువకాని ఆర్డర్లు తీసుకోబడును. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను

THE SIVAKASI MATCHES EXPORTING Co.,
Post Box No 33, Sivakasi. (S.I.Ry)
Tel: "UNIONMATCH"

జాతీయ సామరస్య సాధన

చెన్నపట్నంలో సౌజన్య సంఘ ప్రారంభం

చెన్నపట్నం, జనవరి 6: చెన్నపట్నంలో వివిధ మతములు జాతి మధ్యను, వివిధ రాష్ట్రములు మధ్యనూ సామరస్యమును సాధించుటకు గాను సౌజన్య సంఘమొకటి స్థాపించబడినది. ఈ సంఘము యొక్క చెన్నపురిశాఖ నిన్న సాయంకాలం రాజాజీ పురమందిరంలో మద్రాసు గవర్నరు భవనగరు మహారాజా గారి ప్రారంభోపన్యాసములో జాతీయ సామరస్యాపేక్షకులను చిరకించిరి. భాషా విభేదములు, మరి ద్వేషములు, ఉత్తరాది దక్షిణాది వైషమ్యములు మొదలగునవి జాతీయైక్యతకు భంగము కలిగించుచున్నవనీ, వీనిని నిరోధించుటకు ప్రచారమవసరమనీ చెప్పిరి.

సంకుచిత దృష్టి, అజ్ఞానము మూర్ఖత్వము ఇట్టివి ద్వేషములకు హేతువులనిరి. స్విట్జర్లండు వంటి చిన్న దేశములో నూడు భాషలు వాడుకలో నున్నప్పటికినీ, జాతీయైక్యత ఆదర్శ ప్రాయమైనదనీ చెప్పిరి. సౌరాష్ట్రములోని వివిధ సంస్థానములను చేర్చి ఏక ప్రభుత్వము స్థాపించుటలో తాము చేసిన సహాయమును స్మరించి మహారాజాగారు వివరించిరి.

ప్రాంతీయ భాషలు

రాష్ట్రములు, విశ్వ విద్యాలయములు విద్యార్థులను ఒక చోట నుంచి మరొక చోటికి పంపి, శిక్షణ పొందుటకు అవకాశమిచ్చినచో రాష్ట్రముల మధ్య సహకారమును సామరస్యమును సాధించవచ్చునని శ్రీ కుస్టన్ రాజాగారు చెప్పిరి. పాఠశాలలో విద్యార్థులకు ఇట్టి విధానము నిత్యంధముగా విధించినచో సామరస్యము త్వరలోనే చేకూరగలదని చెప్పిరి. శ్రీ కుస్టన్ రాజాగారు ప్రాంతీయ భాషా నిర్బంధ విధానమును నిశితముగా విమర్శించిరి. ఒక విశ్వ విద్యాలయమునుండి విద్యార్థులను మరొక విశ్వవిద్యాలయమునకు నిర్బంధముగా పంపి శిక్షణనిచ్చినచో బాధలు జాతీయత ప్రత్యేక లక్షణము ప్రాంతీయతలు పోవగలవని శ్రీ జనరాజు చాన్సలరుగారు చెప్పిరి. ఈ విధానము నిర్బంధముగా ప్రతి విద్యార్థి పైనా విధింపరాదని సూచించుచు, మొత్తానికి కుస్టన్ రాజాగారి సూచనను టి. ఆర్. వెంకట్రామ శాస్త్రిగారు బలపరచిరి. అధ్యాపకులను వివిధ రాష్ట్రములు పంపి ప్రత్యేక ఉపన్యాసముల నిప్పించ వలెనని వారు సూచించిరి. శ్రీ వి. యస్. శర్మగారి కృతజ్ఞతాభివందనములతో సభ ముగిసినది.

వస్త్రవ్యాపారం లైసెన్సులు

ఇంకా ఎక్కువమందికి యిస్తాము

మదరాసు, జనవరి 6: చిన్నరాష్ట్రానికి యిచ్చినదు కర్మాగారాల కంట్రోలు లున్నపుడు 12341 చేనేత శాలలుండెను. ఇప్పుడు అది 24050 కి పెరకు పెంచిరి. కనుక చిన్న నగరంలోకాక యితర ప్రాంతాలందు లైసెన్సుపొందిన వ్యాపారస్తులసంఖ్య పెంచుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి. ఇప్పుడు టోకువ్యాపారస్తులు 778, చిల్లర వర్తకులు 10998 గనుగలరు. కనుక 576 టోకువ్యాపారస్తులు, 11,516 చిల్లరవ్యాపారస్తులకు లైసెన్సులొసంగబడును.

మదరాసు నగరంలో టోకుచిల్లర వ్యాపారాలు చెయుచేయ ఆర్థికలబ్ధకుల తరగతి వారికి ఏర్పాటుచేసి, వారికి సెలకు 4 చేట్లు యిస్తారు. వారు యితర చిల్లర వ్యాపారస్తులకు విక్రయించు సరుకులో కలక్టరు అనుమతిపొందాలి. వారికి లైసెన్సు రుసుము రూ 1500.

మదరాసుసగరానికి పేటారు, బిన్నీ కంపెనీల సరుకుకాక, బొంబాయిసంస్థ 888 చేట్లు సెలకు ఒసంగబడును.

సెలవు గూర్చి కేసు

రాజమండ్రి గవర్నమెంటు ట్రయినింగు కాలేజీలో లెక్చరరు, పించను గైకొనుటకు ముందు 24 సెలలుసెలవు సంపాదించుటలు రూలు 82 (సి) ప్రకారం జీతం నష్టపోకుండా యిమ్మనికోరెను. ఆర్కాంటెంటు జనరలుగారు దరఖాస్తు పరిశీలించి, ఆ రూలుప్రకారం 10 సెలలే సెలవుగలదు, మిగిలినది 25 నిబంధనప్రకారం జీతంనష్టంతో తీసుకోవచ్చునని రిపోర్టు పంపెను. అది సరికాదని అంతేయు 82 రూలుప్రకారం గమనించాలని కోరుచు, రిటు ఆఫ్ మాండమసు అనేలు హైకోర్టులో లెక్చరరు దాఖలుచేయగా, న్యాయమూర్తులిద్దరు, అనేలు నిరాకరించిరి.

ధనవ్యయమును తగ్గించుటకు సమగ్ర మంత్రి

సూరత్, జనవరి 5: భావనగర్ సంస్థానము, బొంబాయిరాష్ట్రములోని మూడు జిల్లాలు కలిసి సౌరాష్ట్ర రాష్ట్రముగా ఏర్పడినప్పుడు ఆదంస్థానమునకు చెందిన ఒక పెద్ద ఏరును బొంబాయి ప్రభుత్వమువారికి స్వాధీనము చేయబడినది. ఈ ఏరును పోషించుటకు నెలకొక 600 రూపాయలు ఖర్చుగచున్నవి. ఈ వ్యయమును తగ్గించుటకు బొంబాయి ప్రభుత్వము ఈ నాస్తికరాజును చంపివేయుటకు నిశ్చయించి. త్వరలో యెవరైనా చూచు నక్షణ భాగ్యలేమ పహింపనిచో దీనిని కాల్చివేయుదుమట. దీనికి రోజూకు 20 రూపాయిల విలువగల ఆహారము కావలసియున్నది. దీని చూచుటకు 4 నౌకరులు కావలసియున్నారు. దీనిని రక్షించైనా స్వాధీనము చేయవలయునను ప్రయత్నములో సూరత్ ప్రభుత్వము ఇప్పటికి ఒక నూరు రూపాయిలవరకూ నెలి గ్రాములక్రింద ఖర్చుపెట్టియున్నది.

పూనావిద్యార్థుల నిరశనవ్రత విరమణ

పూనా, జనవరి 5: అధ్యాపక శాసన సభాధ్యక్షుడు జి. వి. మావ్‌లంకర్‌గారు ఇచ్చిన హామీ ఫలితముగ పూనా మెడికల్ కాలేజి విద్యార్థులు ఐదునుగురు నిరశనవ్రతమును విరమించిరి. విద్యార్థుల కోర్కెలను ప్రభుత్వమునకు తెలిపి చర్చించుటకు మావ్‌లంకర్ గారు మాట ఇచ్చిరి.

మదరాసు కార్పొరేషను

మదరాసు కార్పొరేషను సంఘం ఐదు వారం జరిగినపుడు బస్టాటుపై చర్చ ప్రారంభమయ్యెను. సుమారు 12 మంది సభ్యులు రెండు గంటలసేపు విమర్శించినాక వర్తమానిసెను. మురికినీటిని ఉపయుక్తంగా వాడుక చేయుటనూర్చి తగు ఆలోచన చేయుచున్నామని మేయరుగారు తెలిపిరి. తాడు లింగ మదల్యారు మదరాసు కొశాయిటీకు యిచ్చుచున్నంత వాటినగ యిచ్చిరకెప్పుడు లేనిది. ప్రభుత్వం, కార్పొరేషను పురప్రముఖులు గల మదరాసు పరిపాలనకు కార్పొరేషను ఒకటి స్థాపించమని సంగ్యరాయనుగారు సూచించిరి. అందరు సభ్యులు కలిసిమనుని కార్పొరేషను నిచ్చుండి గత ఏడు చేసిన పనికి కొనియాడుచు ప్రసంగించిరి. మేయరు పోవుచున్నారనున్నా అభిమాను అలిబిప్పు పిళ్ళైగారు సేవను కొనియాడుచు ముందు తీర్మానించబడెను.

దేశీయవైద్యం సెంట్రలుబోర్డు

దేశీయ వైద్య పరిపాలనా కేంద్ర సంఘము ఎన్నికనిజంగనలను ప్రభుత్వం వారు మార్చి, యీ వారం గజిటులో ప్రకటించిరి. ఇందు 23 సభ్యుల సంఖ్యను 25 వరకు పెంచిరి.

ఎయిడెడు పాఠశాలల ఉపాధ్యాయులు

ప్రభుత్వ ధనసహాయమును పొందుచున్న పాఠశాలల ఉపాధ్యాయుల జీతపు సెలవులగూర్చిన నిబంధనలను మదరాసు ప్రభుత్వంవారు మార్చి యీ నెల 4 వ తేదీ గజిటులో ప్రకటించిరి.

ఆవుని కొట్టి చంపినందుకు శిక్ష

మినాయి నగరంలో మైదానంలో మేసుకుంటున్న ఆవును కొట్టి చంపినందుకు 12341 చెల్ల శోరాయుండెను. ఇప్పుడు అది 24050 వ. వరకు పెంచిరి. కనుక చిన్న నగరంలోకాక యితర ప్రాంతాలందు లైసెన్సుపొందిన వ్యాపారస్తులసంఖ్య పెంచుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి. ఇప్పుడు టోకువ్యాపారస్తులు 778, చిల్లర వర్తకులు 10998 గనుగలరు. కనుక 576 టోకువ్యాపారస్తులు, 11,516 చిల్లరవ్యాపారస్తులకు లైసెన్సులొసంగబడును.

మదరాసు నగరంలో టోకుచిల్లర వ్యాపారాలు చెయుచేయ ఆర్థికలబ్ధకుల తరగతి వారికి ఏర్పాటుచేసి, వారికి సెలకు 4 చేట్లు యిస్తారు. వారు యితర చిల్లర వ్యాపారస్తులకు విక్రయించు సరుకులో కలక్టరు అనుమతిపొందాలి. వారికి లైసెన్సు రుసుము రూ 1500.

మదరాసుసగరానికి పేటారు, బిన్నీ కంపెనీల సరుకుకాక, బొంబాయిసంస్థ 888 చేట్లు సెలకు ఒసంగబడును.

సెలవు గూర్చి కేసు

రాజమండ్రి గవర్నమెంటు ట్రయినింగు కాలేజీలో లెక్చరరు, పించను గైకొనుటకు ముందు 24 సెలలుసెలవు సంపాదించుటలు రూలు 82 (సి) ప్రకారం జీతం నష్టపోకుండా యిమ్మనికోరెను. ఆర్కాంటెంటు జనరలుగారు దరఖాస్తు పరిశీలించి, ఆ రూలుప్రకారం 10 సెలలే సెలవుగలదు, మిగిలినది 25 నిబంధనప్రకారం జీతంనష్టంతో తీసుకోవచ్చునని రిపోర్టు పంపెను. అది సరికాదని అంతేయు 82 రూలుప్రకారం గమనించాలని కోరుచు, రిటు ఆఫ్ మాండమసు అనేలు హైకోర్టులో లెక్చరరు దాఖలుచేయగా, న్యాయమూర్తులిద్దరు, అనేలు నిరాకరించిరి.

పరంగల్లు జిల్లాకాంగ్రెస్ కార్యకర్తల సభ

స్వామిజీప్రవర్తనపట్ల నిరసన

(స్వకీయ విలేఖరి)

ఖమ్మం, జనవరి 3: పరంగల్ జిల్లా కాంగ్రెసు కార్యకర్తలు ఖమ్మంపెట్టు విజ్ఞాన పాఠశాలలో శ్రీ కొలిపాక కిషన్ రావు అధ్యక్షులను నిన్న తిరిగి సమావేశమయిరి. సంస్థాన కేంద్రకాంగ్రెసు కార్యకర్తలువారు పోటీ కాంగ్రెసువారిని ఖండించుచూ, స్వామిజీపై విశ్వాసము ప్రకటించుచూ చేసిన తీర్మానమును కార్యకర్తలు ఆమోదించుటకై అధికారపూర్వకముగా పంపబడినది. ఆ తీర్మానమును ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు కార్యదర్శి శ్రీ హయగ్రీవాచారి సభవారి ముందుంచిరి. పోటీ కాంగ్రెసువారు అభివృద్ధి నిరోధకులనియూ, వారిచర్య జమీందార్లకు జాగీర్దారులకు నవాబులకు ప్రోత్సాహకరముగా నున్నదనియు తీర్మానములో నుండుట చేతనూ, పైగా కార్యకర్తలు పరస్పరచర్చానంతర మామోదింపవలసిన తీర్మానమునకు మారుగా, పైనుంచి తయారైన తీర్మానము వచ్చుటను సభ్యులు నిరసించిరి. శ్రీ ఊటుకూరి సత్యనారాయణ పోటీ కాంగ్రెసును ఖండించుచూ నొకతీర్మానమును, స్వామిజీకి సంబంధించిన తీర్మానమును వేరుగనూ సక్రమపదజాలముతో తయారు చేయుట ఉచితమని సూచించిరి. శ్రీ జలగం వెంగళరావు అడులు ఇట్టి తీర్మానము చేయు అవసరములేదనిరి. శ్రీ మాణిక్యరావు పోటీకాంగ్రెసును ఖండించుట తమ కిష్టమే గాని, స్వామిజీపైకూడా వారి నిరంకుశత్వమును ఖండిస్తూ విశ్వాస రాహిత్యతీర్మానము పెట్టుటకు వీలున్నదో లేదో అధ్యక్షులు తీర్చవలయునిరి. అంతే శ్రీ కొమరగిరి నారాయణరావు లేచి అంతే నేలికగా విశ్వాసరాహిత్య తీర్మానము పెట్ట వీలులేదనియు, దానికి కాకపద్ధతి కలదనియు తెలిపిరి. శ్రీ కేశవరెడ్డి సభ్యుల కెట్టి తీర్మానమును ప్రవేశపెట్టుటకైనను హక్కు కలదనూ, పైవాటిట్టి తీర్మానములను పంపుట చూడగా వారు ఏవిధమైన పాపములను మూటగొనుటకే ఇట్టి నిరంకుశ పద్ధతులు నవలంబించుచున్నట్లున్నదనిరి. శ్రీ కాళుగూరి నారాయణ తీర్మానము చూడగా వశిష్టుడు తనను బ్రహ్మర్షి అనుటలేదని విశ్వామిత్రుడుపట్టుపట్టినట్లున్నదనియు ప్రాయపడిరి. శ్రీ రామమూర్తి కంటిదత్యనారాయణ ప్రభృతుల నితిశతులలో పోటీ కాంగ్రెసును ఖండించి, స్వామిజీపై విశ్వాసమును ప్రకటించు ఆవసరము కల్గినదని కార్యకర్తలు సంతృప్తి లేనని విజ్ఞప్తిచేయగా శ్రీ ఊటుకూరి సత్యనారాయణరావు తామీ తీర్మానమును వ్యతిరేకించు చున్నామనియు, సెక్రటరీ పండితుడంతవారుచ్చి భాజీపడమని చెప్పినతర్వాత పోటీ కాంగ్రెసువారిని అభివృద్ధి నిరోధకులని నిందించుచూ తీర్మానించుటకు ఎవ్వరునూ ఇష్టపడకూడదని అన్నారు. శ్రీ మాణిక్యరావు వ్యతిరేకతను బలపరచుచూ, ఇంతకుముందు సరళ స్వామిజీతో కలసియున్నవారిని, నేడో రేపో తిరిగి ఐక్యము కావున్నపార్టీవారిని నిందించుట సక్రమముకాదనిరి. శ్రీ పి. తిరుమలరావు, సెక్రటరీ పండితుడుకూడా అభివృద్ధి నిరోధకులతో ఐక్యముకావలెనని చెప్పినట్లు కేంద్ర కాంగ్రెసు కార్యవర్గము వారభిప్రాయపడుచున్నారా అని ప్రశ్నించిరి. శ్రీ కేశవరెడ్డి, ఈ తీర్మానము రాజీ కనుగుణముగా లేదు కాన అంగీకారయోగ్యము కాదనిరి. అయిన తామీ తీర్మానము సవరించుకొనుచున్నామని మనవి యని శ్రీ కాళుగూరి నారాయణ ప్రకటించిరి.

అంటల శ్రీ కేశవరెడ్డి పోటీ కాంగ్రెసును పెట్టుట సక్రమముకాదనియు, అయినను స్వామిజీ "ఎట్టి మూల్యమునైనను చెల్లించి రాజీపడవలెనని తీర్మానమును ప్రవేశపెట్టిరి. శ్రీ కొమరగిరి నారాయణరావు "ఎట్టి మూల్యమునైనను చెల్లించి" అనుపదమును తీసివేయుట బాగుండునని సూచింపగా, శ్రీ ఊటుకూరి సత్యనారాయణ "అధికముగా కృషిచేసి" అని చేర్చిన బాగుండునని తెల్పిరి. సవరణ అంగీకరింపబడెను. చివరకు డా॥ ఉపేంద్రరావు "పోటీ కాంగ్రెసువారు సెక్రటరీ చెప్పినట్లు సూచనలనుసరించి రాజీపడవలెను" అని చేర్చవలెనని చేసిన సూచనతో సహా కేశవరెడ్డి తీర్మానమంగీకరింపబడెను.

ఈ తీర్మానముపై చర్చ ప్రారంభము కాకపూర్వము శ్రీ వి. రామకోటేశ్వరరావు ఒక విరామ తీర్మానమును ప్రతిపాదించిరి. అది ఏమనగా: శ్రీ భండారు చంద్రమౌళీశ్వరరావు దాబాపు సంవత్సరం క్రిందట, కార్యకర్తలలో అధిక సంఖ్యాకులు అనర్హులని ఒక్క ప్రకటన చేసినందుకు కాన వారు ప్రభుత్వమును నిందించి నట్లగును. దీనిపై చర్చింపరాదు.

శ్రీ చంద్రమౌళీశ్వరరావు తామీ ప్రకటనను శక్తిగలిగినవారు వెనుకకు తీసుకొనుటకు, పైగా ఆ ప్రకటన స్థానము సంబంధించి నున్నవర పొందవలసినదని వాదించిరి. శ్రీ రామమూర్తి కంటి సత్యనారాయణ, [illegible] గాని [illegible] ఇచ్చి [illegible] ప్రకటించిన [illegible] కాదని [illegible], తీర్మానము [illegible] కార్యకర్తలు [illegible] ప్రకటించుచు [illegible] వారు [illegible] తీర్మానము [illegible] తీర్మానము [illegible] తీర్మానము

రాష్ట్ర శాసనసభలు

అసెంబ్లీ సభ్యుల సంఖ్యపై పరిషత్తు చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 6: మద్రాసు, బొంబాయి, యు.పి., మధ్యభారతం, బిహార్ రాష్ట్రాలు తమ శాసనసభ్యుల సంఖ్యను పెంచాలని, నేపాలు రాష్ట్రాలకు లెజిస్లేటివ్ అసెంబ్లీతో పాటు లెజిస్లేటివ్ కౌన్సిలుకూడా ఉండవలెనని, అస్సాం, ఒరిస్సా, ఈస్టుపేరగణాలకు లెజిస్లేటివ్ అసెంబ్లీ మాత్రమే ఉండవలెనని రాజ్యాంగ పరిషత్తు నేడు నిర్ణయించెను. (ఇందుకు సంబంధించిన వివరాలు నిన్నటి పత్రికలలో ప్రకటింపబడినవి.) అటుపిమ్మట, రాష్ట్రములలో దిగువ సభలను అనగా లెజిస్లేటివ్ అసెంబ్లీలను ఏవిధముగా నిర్మించవలెను అన్న అంశముపై చర్చ సాగెను. అసెంబ్లీకి వయోజన ఓటింగు పద్ధతిమీద ఎన్నికలు జరగవలెనని సదస్సు క్లాజులో విధింపబడెను. లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యుల సంఖ్య 300 కు మించకూడదని క్లాజులో ఒక నిబంధన ఉన్నది. నిర్దిష్ట సంఖ్యను 300 కు జరుపుల 450 చేయవలెనని డా॥ అంబేద్కరుగారు తెలుపుతూ తాము ఈ క్లాజుకు ఒక సవరణను ప్రతిపాదించిరి.

శాసనసభ్యులకు నిర్దిష్టవిధంగా ఒక నిర్దిష్ట సంఖ్యను నిర్ణయించవలదని కొన్ని ఆరక తీర్మానాలు రాగలవనీ, ఈ నిబంధనను అమలు పరించి ఎన్నికలు జరిపితే, పెద్దరాష్ట్రాలకు చాలా అన్యాయం జరుగుతుందనీ, చిన్న రాష్ట్రాలలోని 50 వేలమందికి ఒకడు చొప్పున శాసనసభ్యుడు ఉంటే, కొన్ని పెద్ద రాష్ట్రాలలో లక్ష 20 వేలమందికి కలిసినా ఒక్క శాసనసభ్యుణ్ణి ఎన్నుకోడానికి వీలుండదనీ, సభ్యులు అనేకమంది చర్చాక్రమంలో ఈ నిబంధనను విమర్శించిరి.

తూర్పు పంజాబులోనూ పశ్చిమ బెంగాలులోనూ జనసంఖ్య ఇటీవల చాలా మారిపోయినదనీ, అందుచేత ఈసారి ఎన్నికలు జరపడానికి ముందు కనీసం ఈ రెండు రాష్ట్రములలో అయినా జనాభా లెక్కలు కొత్తవి తీయాలనీ, పాత లెక్కలను ఆధారంగా తీసుకొని ఎన్నికలు జరిపితే కొన్నివర్గాలకు చాలా అన్యాయం చేసినట్లు అగుతుందనీ, ఈ రాష్ట్రములనుండి వచ్చిన సభ్యులు ఏకగ్రీవంగా విజ్ఞప్తి చేసిరి.

చర్చ వివరాలు

శాసనసభలకు వయోజన ఓటింగు పద్ధతిపై ఎన్నికలు జరగవలెనని, లక్షమంది జనాభాకు ఒకడుకంటె ప్రతినిధి ఉండడానికి వీలు లేదని ప్రతిరాష్ట్రంలోనూ శాసనసభ్యుల సంఖ్య 300 కు మించకుండా 60 కి తగ్గకుండా ఉండవలెనని క్లాజులో నిర్దేశించబడినది.

ప్రొ॥ కె. టి. షా గారు అభ్యర్థులకు ఫలానా అర్హతలు ఉండవలెనని, ఫలానా అనర్హతలు ఉన్నవారు ఎన్నికలలో పాల్గొనుటకు వీలులేదని సవివరంగా ఉదహరిస్తూ ఒక సవరణను ప్రతిపాదించిరి.

లక్షమంది జనాభాకు ఒక్క శాసనసభ్యుడు చాలనీ 75 వేలమందికి ఒకడు చొప్పున శాసనసభ్యులను ఎన్నుకోవ్యవలెనని, టి. టి. కృష్ణమాచారిగారు ఒక సవరణను ప్రతిపాదించిరి. రాష్ట్ర శాసనసభ్యుల గరిష్ఠ సంఖ్యను 300 నుంచి 500 కు పెంచాలని కృష్ణమాచారిగారు మరో సవరణ కూడా ప్రతిపాదించిరి. గరిష్ఠ సంఖ్య మూడువందలే ఉంటే, మద్రాసు వంటి పెద్ద రాష్ట్రాలకు చాలా అన్యాయం జరుగుతుందని కృష్ణమాచారిగారు అనిరి.

ఇటీవల షెడ్యూలులోలేనివారు, తూర్పు పంజాబునుండి పశ్చిమ బెంగాలునుండి అనేకమంది ముస్లిములు పాకిస్తాన్‌కు వలస పోయిరనీ పాకిస్తాన్ నుంచి అంతకు ధీటుగా హిందువులు ఈ రాష్ట్రాలకు వలస వచ్చిరనీ, అందుచేత పాత జనాభాలెక్కలను ఆధారంగా తీసుకొని ఎన్నికలు జరిపితే ముస్లింలకు ఎక్కువ ప్రాతినిధ్యము, హిందువులకు కొద్దిగా తక్కువ ప్రాతినిధ్యమూ వచ్చినట్లు అవుతుందనీ, కాబట్టి ఎన్నికలు జరిపేముందు కనీసం ఈ రెండు రాష్ట్రములలో అయినా కొత్త జనాభా లెక్కలు తీయడం అవసరమనీ పండిత్ ఠాకూర్‌దాస్ భార్గవా సర్దార్ హుకమ్ సింగ్, పండిత్ మైత్రేయ ప్రభృతులు వాదించిరి. ప్రతిరాష్ట్రంలోనూ శాసనసభ్యులకూ జనాభాకూ ఒకే నిష్పత్తి ఉండాలని పండిత్ మైత్రేగారు కోరిరి. క్లాజుపై చర్చ పూర్తయ్యేసరికి సభ వాయిదాపడెను.

స్కాండినేవియా దేశాలు చేరవచ్చును

కోపెన్‌హాగెన్, జనవరి 6. నార్వే, డెన్మార్కు, స్వీడన్ల ప్రధాన మంత్రులు విదేశాంగ మంత్రులు స్కాండినేవియాలో ఎక్కడో జరిగే సమావేశానికి హాజరవుతున్నారని తెలియవచ్చినది. అట్లాంటిక్ ఒడంబడికలో పాల్గొనుటకు స్కాండినేవియన్ దేశములుకూడా ఆహ్వానింపబడవచ్చునని వాషింగ్టన్‌నుండి ఇటీవల వచ్చిన కథనాన్ని ఈ సమావేశంలో కొందరు ముడిపెడుతున్నారు. దీనిని గురించి ఉత్తరోత్తరా ఒక ప్రకటన వెలువడగలదని డెన్మార్కు ప్రభుత్వం ఇవాళ ప్రకటించినది.

సంస్థాన కాంగ్రెస్‌లో ప్రాథమిక సభ్యులను చేర్పించు కార్యక్రమం

హైదరాబాదు, జనవరి 7: స్వామి రామానంద తీర్థ నాయకత్వాన, జనవరి 1 నుండి కాంగ్రెస్ నాయకత్వాన ఉన్న సంస్థాన కాంగ్రెస్‌లోకి కొందరు పదవులు, తమ తమ పదవులలో ప్రాథమిక సభ్యులను చేర్పించు కార్యక్రమం, పట్టుదలతో ప్రారంభించినది.

అత్రాఫ్ బిందాల్లా ఒక గ్రామంలో స్వామి రామానంద తీర్థగారు యిచ్చిన ఒక బహిరంగ సభలో ప్రసంగించుచు "స్వామిజీ అతని అనుచరులు కమ్యూనిస్టులు" అని కొందరు మంచి చేయుచున్న ప్రయత్నం పూర్తిగా అపజయమైనదనీ తెలిపారు. "మీరు అందరూ కమ్యూనిస్టులతో పోరాడినారు. ఇప్పుడు మీరు పోరాడుచునే యున్నారు". అని తీర్థగారు చెప్పిరి. ప్రజలందరు సంస్థాన కాంగ్రెస్‌లో చేరి దాని బలమును వృద్ధి చేయవలసిందిగా స్వామిజీ విజ్ఞప్తిచేసిరి.

జనార్దన రావు దేశాయ్ పక్ష ప్రధాన కార్యదర్శి బూర్గుల రామకృష్ణారావుగారు నుల్బార్గాలో ఒక బహిరంగ సభలో ప్రసంగించుచు. దేశం రాజకీయ సిద్ధాంతాల సంఘర్షణలో మునిగి పోయినప్పుడు, తమ ప్రాంతస్వామిక సంస్థ స్టేట్ కాంగ్రెస్ సంస్థగా గానీ, కమ్యూనిస్టు సంస్థగానూ మారకుండా చూచుటకే వ్యాప్తి ప్రజలమీద ఉన్నదని చెప్పిరి. "ప్రజల సంఘంగా కాంగ్రెసు గాంధీజీ నిర్మాణ కార్యక్రమం ద్వారా ప్రజాభ్యుదయమునకు కృషిచేయవలెను. ఆర్థిక, రాజకీయ మత సమాన త్వమే కాంగ్రెస్ లక్ష్యము. దీనిని వర్గసహకారం వల్లనే సాధింప వీలగును కాని వర్గ సంఘర్షణ వల్ల కాదు. "అని రామకృష్ణారావుగారు చెప్పిరి.

సంస్థాన కాంగ్రెసులోని విభేదాలను గురించి ప్రస్తావించుచు, ఐక్యత కొరకు తాము చేసిన ప్రయత్నములు వన్నిటినీ రామానందతీర్థగారు కాలదన్ని వేసినారని చెప్పిరి. సంస్థాన ప్రజలలో అశేష పలుకుబడిగల వర్గమును, అధికారంలో నున్న తన జట్టు చెప్పినట్లు వినే సంస్థాన కాంగ్రెస్ నుండి తొలగించుట ద్వారా స్వామిజీ పెద్ద తప్పిదం చేసినారనిరి. నిజాం గవర్నమెంటు, సంస్థానమును భాషా భాగాలుగా విభజించుట, మెదలగు సమస్యలను గురించి త్వరలో సమావేశం కానున్న రాజ్యాంగ పరిషత్తే అధికార పూర్వకంగా నిర్ణయించి పరిష్కరించవలసియున్నదని రామకృష్ణారావుగారు చెప్పిరి. రాజ్యాంగ పరిషత్తు నిర్ణయాలలో ప్రజాభిప్రాయమే ఉండునట్లుగా చేయుటకు, ప్రజలందరు సంస్థాన కాంగ్రెస్‌లో చేరవలెనని విజ్ఞప్తి చేసిరి.

సంస్థానంలో కాంగ్రెస్ సేవాదళ నిర్మాణం

హైదరాబాద్, జనవరి 5: సంస్థానంలో కాంగ్రెస్ సేవాదళమును నిర్మించుటను గురించి నిన్న సాయంకాలం, హైదరాబాద్ మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ చౌధరి, హైదరాబాద్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు డా॥ జి. ఎస్. మేళంటోగార్లు చర్చించినట్లు తెలియుచున్నది. సంస్థానంలో కాంగ్రెస్ సేవాదళ నిర్మాణమును గురించి అంతిమ నిర్ణయం జరిగిన తర్వాత దానికి కాంగ్రెస్ సేవాదళ్‌స్థాపకుడు డా॥ ఎస్. ఎస్. హార్దికర్ గారు ప్రారంభోత్సవం జరిపెదరని తెలియుచున్నది. హార్దికర్‌గారు సంస్థానంలోకి రాకూడదని 25 సంవత్సరముల కిందట విధింపబడిన నిషేధమును యిటీవలనే మిలిటరీ ప్రభుత్వం తొలగించినది.

బిదర్‌జిల్లాలో స్వామిజీ పర్యటన

హైదరాబాద్, జనవరి 5: బిదర్ జిల్లాలో స్వామి రామానంద తీర్థగారిపర్యటన గురించి సంస్థాన కాంగ్రెస్ కార్యాలయము వారిచ్చిన ప్రకటించిరి: ఘనాపూర్ పాలెంలోని దుర్గాపరమేశ్వరిలో స్వామిజీ హిందూ ముస్లిం ప్రజలను సమావేశపరచి, ఊరేగింపులు గలియుట నిషేధించి, ఐకమత్యముతో మెలగవలెనని ఉద్బోధించిరి. స్వామిజీ గమనమున ఉభయవర్గముల వారూ కరచాలనముచేసికొని సుహృద్భావము చాటిరి. తర్వాత స్వామిజీ పలుగ్రామము జిల్లిరి. లోగుం గ్రామమున చాల ఘర్షణలు జరిగెను. దాదాపు అన్ని ఇళ్లు ధ్వంసగావింపబడెను. స్వామిజీ అన్నియు పరిశీలించిరి. అయితే ఇప్పుడు అక్కడి హిందువులకు ముస్లిములపై కడుపుమంటలేదు. పోలీసు చర్యల అనంతరము చాలమంది ముస్లిములు తమకు ఏదో ప్రమాదము సంభవించునను ఉత్తర్వులతో గ్రామము వదలి పారిపోయిరి. బిదర్‌లో స్వామిజీ జిల్లా కలెక్టరు, పోలీసు సూపరింటెండెంటుగార్లను కలుసుకొని పరిస్థితులు చర్చించెను. పంటలు పండిన ప్రదేశములలో రైతులపై లెవీ పన్నుకుండ చూచిదమని సంస్థానాధిపతులకు కొంతకాలము ఆహార పదార్థములు ఉచితముగ ఇచ్చెదమని కలెక్టరు స్వామిజీకి తెలియచేసెను. ఈ పరిణామములలో బారిస్టర్ అబ్దుల్ హసన్ సయ్యద్ అలీ, మాడపాటి రామచంద్రరావు, కృష్ణారావు, జాఫిర్ హుస్సేన్, ముల్లా బాసిత్ హుస్సేన్, ముల్లా అబ్దుల్ బాసిత్ పాల్గొనిరి.

పోటీకాంగ్రెస్ నాయకులకు నల్లజండాల ప్రదర్శనా ప్రయత్నం

ఖమ్మం మెట్టు, జనవరి 5: నిన్న సాయంత్రం సుంకిశాల మల్లేశ్వరదేవాలయ పరిసరాలలో పోటీ కాంగ్రెసువారి అధ్వర్యమున బహిరంగసభ జరుగునని కరపత్రములు పంచిపెట్టబడినవి. ఆ కరపత్రములో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారు బహిరంగసభలలో యుపన్యసించెదరని వివరింపబడినది. శ్రీ రామకృష్ణారావు గారు సాయంత్రం రైలులో వచ్చుదురనే తలంపుతో పట్టణ యువకులు పెక్కుమంది రైలుస్టేషన్‌కు వచ్చి నల్లజండాల ప్రదర్శనం జరుప సిద్ధపడిరి. అంతకు పూర్వమే "పోటీ కాంగ్రెస్ తెరవెనుక రహస్యము" అనే కరపత్రములు విరివిగా పంచిపెట్టబడినవి. రామకృష్ణారావుగారు విచ్చేయనందున ప్రదర్శనం జరుగలేదు. సభకూడా జరుగలేదు. (స్వ. వి.)

పోటీ కాంగ్రెస్ కార్యకలాపాలు

నిజామాబాద్ జిల్లాలోని చాల పట్నములలో, పల్లెలలో పోటీకాంగ్రెసు సంఘములు స్థాపింపబడినవని పోటీ కాంగ్రెస్ కేంద్రసంఘమువారు ప్రకటించిరి.

హిందూస్తానీ ప్రచార సభ హైదరాబాద్ రాష్ట్ర సమావేశం

ప్రభుత్వశాఖలలో హిందూస్తానీ ప్రవేశపెట్టవలెనని విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 4: హిందూస్తానీ ప్రచారసభ హైదరాబాద్ శాఖ మరియు రాష్ట్ర కార్యదర్శి జంగ్ బహదూర్ లతో యిచ్చిన ఉపదేశమై ప్రభుత్వ రాష్ట్రమన్నిటిలోను, విద్యాసంస్థలలోను, హిందూస్తానీ ప్రవేశపెట్టవలసిందనీ, ప్రభుత్వోద్యోగులందు పాఠశాల దేవనాగరి లిపులలో హిందూస్తానీ నేర్చుకొనుటకు కలుగచేయవలయునని సమస్యపరులనందని హైదరాబాదు ప్రభుత్వమును కోరిరి. ఈ విషయంలో అన్నివిధాల సహాయపడుటకు సభ సిద్ధంగానున్నదని తెలియజేసిరి. ఈ సమావేశానికి విశ్వవిద్యాలయంలో పరిశోధన చేస్తున్న హిందూస్తానీ ప్రవేశపెట్టుటకు నిర్ణయించినందుకు విశ్వవిద్యాలయ ఉపాధి కార్యదర్శిని అభినందించిరి. సభ రిజిస్టరు హిందూస్తానీలో ఒక వారపత్రికను నడపుటకు నిర్ణయించిరి. వచ్చే సంవత్సరానికి హిందూస్తానీ ప్రచారసభ హైదరాబాదుశాఖకు రంగారావుగారు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి.

కార్మికుల సమ్మె నోటీసు

హైదరాబాదు, జనవరి 6: ఆల్విన్ మెటల్ వర్క్స్, బాటిల్ గ్లాస్ ఫాక్టరీ, ఆస్బెస్టాస్ సిమెంటు ఫాక్టరీ, హైదరాబాద్ సింథెటిక్, అండ్ కెమికల్ ప్రొడక్ట్స్ ఫాక్టరీలకు చెందిన సుమారు 5 వేలమంది కార్మికులు నిన్న పాయంత్రము భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ హైదరాబాదు శాఖ అధ్యక్షులు పరిశ్చంద్ర హెడాగారి అధ్యక్షతను సమావేశమై ఆయా సంస్థల యజమానులకు 21 రోజుల సమ్మె నోటీసు అందచేయుటకు తీర్మానించిరి.

రూ 30/- లు కరువు భత్యము ఇవ్వవలెనని, స్త్రీలకు రూ 35/- లు పురుషులకు రూ 45/- లు కనీస వేతనం నిర్ణయింపవలెనని, కార్మికుల కోరికలు. ఆయా సంస్థలవారికి ఈ కోరికలు ఇదివరకే తెలియచేయ బడినవి కాని, ఇంతవరకు తృప్తికరమైన జవాబు రానందున ఇప్పుడు ఈ విషయము తీర్మానించవలసెను. ప్రభుత్వ వాణిజ్య, కార్మిక సభ్యుల కనేకుల ఎదుట ప్రదర్శనములు జరుపుటకు కూడ తీర్మానించిరి. కార్మికుల కోర్కెలు అపరిమితమైనవి కావని, బొంబాయిలో ఇవ్వబడుచున్న వేతనముల కంటే చాల తక్కువే కోరుచున్నారని హెడాగారనిరి.

అ. భా. రై. ఉద్యోగుల కార్యదర్శితో సంప్రతింపులు

నిజాం సంస్థాన రైల్వే ఉద్యోగుల సంఘం అధ్యక్షు కార్యదర్శులు వల్లూరు బసవరాజు, మల్లి కార్జునరావుగార్లు నేడు హకీంపేట విమానాశ్రయంలో, బొంబాయి నుండి వచ్చు పట్నం వెళ్లుచున్న అ. భా. రై. ఉద్యోగుల ఫెడరేషన్ కార్యదర్శి ఎస్. సదుస్వామిగారిని కలుసుకొనిరి. బొంబాయి సంప్రతింపులు అసంతృప్తిగ విరిచినవని, సమ్మె బాలటు తీసికొనుట ఆగదని సదుస్వామిగారు అన్నట్లు మల్లి కార్జునరావుగారు తెలిపిరి. (స్వ. వి.)

రోడ్లపై నూరు రూపాయల నోట్లు దొరకుట

పురుషోత్తమనాయుడు అనే ఆయనకు ట్రూప్ బజారులోని ఒక హోటల్ వద్ద 9 నూరు రూపాయల నోట్లుగల ఒకపంచి, దాబాపు అదేసమయంలో వెంకయ్య వసంతరావు అనే వారలకు అబీడ్ రోడ్డులో 30 నూరు రూపాయల నోట్లుకలపంచి దొరికినవట. వారు వాటిని ట్రూప్ బజార్ పోలీసుస్టేషనులో అప్పగించిరి.

పెట్రోలు సప్లయి

మాచి మానయితో మరిగే మాగు నెలలకు, హైదరాబాదు సంస్థానమునకు 10 లక్షల టన్నుల పెట్రోలు సప్లయి చేయుటకు భారతప్రభుత్వము నిర్ణయించినది. సంస్థానములో మానమునకు 8 లక్షల టన్నుల పెట్రోలు అవుచున్నదట. కనుక ఈ కోటా చాలదు. కాని ఈ కూడుగు నెలలలో కోటాలో సగమునకు మించి సరఫరా అగుట కష్టమని, కనుక సంస్థానములోనివారు గవాణా కమీషనరు సప్లయిచేయు పవర్ ఆల్కహాల్ ఉపయోగించవలసి ఉండునని తెలియుచున్నది.

నిజాం సరిహద్దులలో కమ్యూనిస్ట్ దౌర్జన్యాలు

ప్రధానామాత్యుని వద్దకు రాయబారం వెళ్లుటకు సన్నాహం

వి. కృ. జిల్లా కాంగ్రెసు తీర్మానం

విజయవాడ, జనవరి 5: కృష్ణా, గుంటూరు జిల్లాల నానుకొనివున్న హైదరాబాదు జిల్లాలలో, పోలీసు చర్యల అనంతరం, కమ్యూనిస్టుల దౌర్జన్యములు అధికముగా ఉంటున్నందున, ముఖ్యముగా కాంగ్రెసువారుల ప్రాణాపాయములకు ముప్పు ఎక్కువగ ఉంటున్నందున ఈ విషయమై భారత ప్రధానామాత్యుని, రాష్ట్రప్రధానిని సందర్శించి పరిస్థితి వివరములతో ఒక విజ్ఞాపిక సమర్పించుటకు కాకాని వెంకటరత్నముగారు మరి ముగ్గురు గల ఒక రాయబారవర్గమును ఏర్పాటు చేయుచు, గత ఆదివారం ఇచ్చట జరిగిన పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘ అత్యవసర సమావేశములో తీర్మానించబడెను.

ఈ సమావేశము వి. కృ. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నంగారి అధ్యక్షతను జరిగెను. కమ్యూనిస్టుల అక్రమచర్యలను అణచివేయుటకు తీవ్రచర్యలు తీసికొనవలెనని, అరెస్టయిన కమ్యూనిస్టులను విడుదలచేయుటగాని, పెరోలు మీద దయచేసి పెట్టుటగాని చేయరాదని కూడా చెన్నరాష్ట్ర ప్రభుత్వమును కోరుచు తీర్మానించిరి. పైన ఉదహరించిన విజ్ఞాపిక ప్రతులను రాష్ట్రపతికి, రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులకి అందచేయుటకును, శాసనసభ ఈ సారి సమావేశమైనప్పుడు ఈవిషయమై ఒకవాయిదా తీర్మానము ప్రతిపాదించవలసినదిగా అయ్యదేవర కాళేశ్వరరావుగారిని కోరుటకును కూడ తీర్మానించిరి.

శ్రీ త్యాగరాజ సంగీతకళాపరిషత్తు పోటీ పరీక్షలు

విజయవాడ, జనవరి 5: స్థానిక శ్రీ త్యాగరాజ సంగీత కళాపరిషత్తు యాజమాన్యమున జరుగు సంగీత పోటీ పరీక్షలకు దరఖాస్తులు పంపుకొను వ్యవధి జనవరి 18 వ తేదీవరకు పొడిగింపబడినదని కార్యదర్శి శ్రీ పారుపల్లి రామకృష్ణయ్యపంతులు గారు వ్రాసిరి.

అ. భా. రై. ఉద్యోగుల కార్యదర్శితో సంప్రతింపులు

నిజాం సంస్థాన రైల్వే ఉద్యోగుల సంఘం అధ్యక్షు కార్యదర్శులు వల్లూరు బసవరాజు, మల్లి కార్జునరావుగార్లు నేడు హకీంపేట విమానాశ్రయంలో, బొంబాయి నుండి వచ్చు పట్నం వెళ్లుచున్న అ. భా. రై. ఉద్యోగుల ఫెడరేషన్ కార్యదర్శి ఎస్. సదుస్వామిగారిని కలుసుకొనిరి. బొంబాయి సంప్రతింపులు అసంతృప్తిగ విరిచినవని, సమ్మె బాలటు తీసికొనుట ఆగదని సదుస్వామిగారు అన్నట్లు మల్లి కార్జునరావుగారు తెలిపిరి. (స్వ. వి.)

రోడ్లపై నూరు రూపాయల నోట్లు దొరకుట

పురుషోత్తమనాయుడు అనే ఆయనకు ట్రూప్ బజారులోని ఒక హోటల్ వద్ద 9 నూరు రూపాయల నోట్లుగల ఒకపంచి, దాబాపు అదేసమయంలో వెంకయ్య వసంతరావు అనే వారలకు అబీడ్ రోడ్డులో 30 నూరు రూపాయల నోట్లుకలపంచి దొరికినవట. వారు వాటిని ట్రూప్ బజార్ పోలీసుస్టేషనులో అప్పగించిరి.

పెట్రోలు సప్లయి

మాచి మానయితో మరిగే మాగు నెలలకు, హైదరాబాదు సంస్థానమునకు 10 లక్షల టన్నుల పెట్రోలు సప్లయి చేయుటకు భారతప్రభుత్వము నిర్ణయించినది. సంస్థానములో మానమునకు 8 లక్షల టన్నుల పెట్రోలు అవుచున్నదట. కనుక ఈ కోటా చాలదు. కాని ఈ కూడుగు నెలలలో కోటాలో సగమునకు మించి సరఫరా అగుట కష్టమని, కనుక సంస్థానములోనివారు గవాణా కమీషనరు సప్లయిచేయు పవర్ ఆల్కహాల్ ఉపయోగించవలసి ఉండునని తెలియుచున్నది.

రజాకార్ల విడుదల

హైదరాబాద్ జిల్లాలో గత వారంలో 150 మందికి పైగా రజాకార్లు విడుదలచేయబడిరి. త్వరలోనే యింకా అనేకమంది విడుదల చేయబడగలరని తెలియుచున్నది.

హైద్రాబాదుకు మున్షీ కిద్వాయ్‌గారల ప్రయాణం

హైదరాబాదు, జనవరి 6: జనవరి 22 వ తేదీన విజయవాడలో జరుగు శ్రీ ఎం. మున్షీగారు, శ్రీ కుల్కర్ణి కిద్వాయిగారు ఇచ్చటికి వచ్చియున్నారు. వీరు నగరమున రెండురోజులు వుండెదరు. హైదరాబాదు సంస్థాన కాంగ్రెస్ మున్షీగారికి సన్మానము జరుపదలచినది. యు. ప్రె. కార్యదర్శి స్వామిజీకి తెలియచేసెను. ఈ పరిణామములలో బారిస్టర్ అబ్దుల్ హసన్ సయ్యద్ అలీ, మాడపాటి రామచంద్రరావు, కృష్ణారావు, జాఫిర్ హుస్సేన్, ముల్లా బాసిత్ హుస్సేన్, ముల్లా అబ్దుల్ బాసిత్ పాల్గొనిరి.

పోటీ కాంగ్రెస్ కార్యకలాపాలు

నిజామాబాద్ జిల్లాలోని చాల పట్నములలో, పల్లెలలో పోటీకాంగ్రెసు సంఘములు స్థాపింపబడినవని పోటీ కాంగ్రెస్ కేంద్రసంఘమువారు ప్రకటించిరి.

ప్రయాణీకుల బస్సుపై కమ్యూనిస్టుల దాడి

డ్రైవరు హత్య: 7 గురికి గాయాలు

హైదరాబాదు, జనవరి 6: మంగళవారం జనవరి నెల 4 తారీఖున కోడ్డు మీద పోవుచున్న ఒక ప్రయాణీకుల బస్సును సాయుధ కమ్యూనిస్టులు ముట్టడించి బస్సు డ్రైవరును హత్యచేసిరి. ప్రయాణీకులలో 7 గురికి గాయపరచిరి. అని హైదరాబాదు సంస్థాన కాంగ్రెస్ వారు తెలియజేయుచున్నారు.

మానుకోటతాలూకాలో హత్య

కరీంగుట్ట, జనవరి 4: మానుకోట తాలూకా శ్రీ రామగిరి గ్రామవాస్తవ్యుడు గండిశాయన్న అనువాని భార్యను కమ్యూనిస్టులు హత్యచేసిరి. ఈ ప్రాంతంలో కమ్యూనిస్టులు సాయుధులయి దౌర్జన్యాలు చేస్తూంటారని తెలియుచున్నది.

మానుకోట తాలూకాలోనే కొడ్డాల గ్రామవాస్తవ్యుడు చామల జగన్నాథం అను కమ్యూనిస్టును మానుకోట పోలీసులు అరెస్టు చేసిరి.

మానుకోట అగ్గిపెట్టెలమిల్లు కార్మికులకు జీతము, వేతనములు హెచ్చించేదమని మిల్లు యజమానులు వాగ్దానం చేయుటచే కార్మికులు సమ్మె విరమించిరి.

మానుకోట తాలూకాలో మరొక హత్య

మానుకోట తాలూకా కొరిలిగ్రామ నివాసియగు చెన్నబోయిన నర్సయ్య అను వానిని కమ్యూనిస్టులు హత్యగావించినారు. ఈ తాలూకా బలపాలగ్రామంలో కమ్యూనిస్టులనే అనుమానంపై పలువురు అరెస్టుచేయబడిరి.

పాతర్లపాడు గ్రామంలో హత్య

ఖమ్మం, జనవరి 6: ఈ తాలూకా పాతర్లపాడు గ్రామంలో కొందరు కమ్యూనిస్టులు గత రాత్రి 12 గంటల వేళ ప్రవేశించి ప్రముఖ రైతుగ పాకూరి వీరయ్యగారిని వారి కుమారులు ముగ్గురని తీవ్రంగా కొట్టి, వీరయ్యగారిని పొలి బయటకు తీసుకొని వెళ్లి హత్యగావించినారు.

పోలీసు స్టేషన్‌పై కమ్యూనిస్టుల దాడి

ఖమ్మంమెట్టు, జనవరి 1: ఈ తాలూకా చింతకాని పోలీసుస్టేషన్‌పై సుమారు వందమంది కమ్యూనిస్టులు డిసెంబరు 15 రాత్రి దాడిచేసిరి. మొదట రైల్వేస్టేషనును ముట్టడించి టెలిగ్రాం తీగెలను తెంపి తర్వాత పోలీసు స్టేషన్, కాంగ్రెస్ కార్యాలయములపై దాడిజరిపిరి. స్థానికంగా నిజాం పోలీసులు చాలామంది చాలినంత ఆయుధసామగ్రి కలిగివున్నప్పటికీ స్వరక్షణ తప్ప ప్రజలను, కాంగ్రెసు వారిని రక్షించు ప్రయత్నం చేయలేదని తెలిసినది. ఈ దాడిలో పలువురు కాంగ్రెసువారులు హింసించబడిరి. ముగ్గురు కాంగ్రెసు కార్యకర్తలను ఎత్తుకొని వెళ్లిపోయినారు. వీరి ముగ్గురిని చంపివేసినట్లు భావించబడుతున్నది. పోలీసులు ఈ విషయంలో దర్యాప్తు జరుపుచున్నారు. (స్వ. వి.)

వరంగల్ జిల్లాలో అదనపు పోలీసు బలం

కమ్యూనిస్టు ఉపద్రవం పెరుగుచున్నదని చెప్పబడుచున్న వరంగల్లు జిల్లాలో అదనంగా పోలీసుబలం నియమింపబడుచున్నదనీ, త్వరలోనే 200 మందికి పైగా కాన్‌స్టేబులు రిక్రూట్ చేయబడుదురనీ తెలియుచున్నది.

కమ్యూనిస్టుల అరెస్టు

శ్రీమతి కరుణాదేవి అను కమ్యూనిస్టు నాయకురాలు, మరి 4 గురు కమ్యూనిస్టులు అరెస్టుచేయబడి హైదరాబాద్ సెంట్రల్ జైలుకు తీసుకొని పోబడినారని హైదరాబాద్‌కు వార్తలు వచ్చినవి. శ్రీమతి కరుణాదేవి పరారీలోనున్న సి. పి. సి. నాయకుడు అను కమ్యూనిస్టు భార్య.

నిజాం కమ్యూనిస్టు అరెస్టు

సుడిపాడు, జనవరి 4: వరంగల్లుజిల్లా పోమకరం గ్రామానికి చెందిన కొండపోలు వెంకయ్య అను ప్రముఖ కమ్యూనిస్టును సుడిపాడు స్పెషల్ గ్రాంచిపోలీసులు అరెస్టు చేసిరి. స్థానిక ఫస్టు మాజిస్ట్రేటు గారు యితనిని రాజమండ్రి జైలుకు డిటెన్యూగా పంపిరి. ఇతడు నిజాం రాష్ట్రములోనుండి, ఒక ప్రజా కోర్టును స్థాపించి ఎందరికో మరణశిక్ష వేయించినట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

పోలీసు తాలూకా వ్యవసాయకూలీ యూనియన్

ప్రకటన మహాసభ జనవరి 11 వ నిదుబ్రోలులో సంత్రి శ్రీ పేరుల కూర్మయ్యగారి అధ్యక్షతను జరుగును.

కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు

కడపజిల్లా కాంగ్రెస్‌సంఘ తీర్మానం

కడప, జనవరి 6: ఈ జిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం గత ఆదివారం జరిగినప్పుడు యీ కింది తీర్మానం చేసిరి.

"సర్వరాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఆలోచించుచున్న కృష్ణా పెన్నార్ ప్రాజెక్టు వలన కడప, నెల్లూరు, బద్వేలు, రాజంపేట, తాలూకాలలో అతిసారవంతమైన, జిల్లాలో సంస్థ పరిశ్రమలలో ముఖ్య ప్రదేశాలైన 3 లక్షల యకరాలకు నీటిసుంకం కలుగును. దీనివలన అనేకవేల కుటుంబాలు తరతరాలనుండి ఉంటున్న యిండ్లను వదలి యితర ప్రదేశాలకు పోవలసివచ్చును. ఈ విషయాన్ని ఆ ప్రజలకు తెలియజేయకుండా ప్రాజెక్టును గురించి ఆలోచించటం అతిఘోరం. ఇంతేగాక జిల్లా ఆహారస్థితి పూర్తిగా దెబ్బతినగలదు. ఈ ప్రాజెక్టు వలన, రాయలసీమలోని అతిసారవంతమైన ప్రదేశాన్ని నీటిలోముంచి, యిప్పటికే బాపులరలన, విద్యుచ్ఛక్తిలన బాగుగానున్న నెల్లూరు కొంగ్పట్టు, ఉత్తరదక్షిణ ఆర్కాట్ జిల్లాలకు అదనంగా నీటిపదతి కలుగజేయుట కాగలదు. కాబట్టి, అన్ని విషయములలోను పెనుకబడియున్న రాయలసీమ ప్రాణాలకి హానికలిగించునట్టి యీ ప్రాజెక్టునుగురించి తలపెట్టవద్దని కర్నూలు జిల్లా కాంగ్రెస్ సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించుచున్నది." ప్రభుత్వం తగిన కంట్రోళ్లు ప్రవేశపెట్టుటకు అనుమతి ఇవ్వజేయుచు, ప్రజావాక్యాన్ని పాలించి కంట్రోళ్లను ప్రవేశపెట్టవద్దని వేరొకతీర్మానం చేసిరి. భారతజాతీయ కాంగ్రెసు కార్యకారిణీ సభ్యవర్గంలో శ్రీ ఎన్. జి. రంగాగారు, ఊరడుట, ప్రస్తుతం అనేక యాతనలను భరించుచున్న రైతులకు, కార్మికులకు ఆశాజనకం కాగలదని ఒకతీర్మానం చేసిరి. బిల్లాలోని రోడ్లన్నీ పూర్తిగా దెబ్బతిన్నవనీ వీటిని సరమ్మతుచేయించుటకు తక్షణ చర్యలు తీసుకొనవలసిందనీ, ప్రభుత్వమును కోరుచు ఒక తీర్మానం చేసిరి.

విజయవాడ గుంతకల్లు రైళ్ల రాకపోకలకు ఆటంకం

ఫిరంగిపురంవద్ద గుడ్సుబండి పట్టాలు తొలగిపడుట

నరసరావుపేట, జనవరి 5: నిన్న రాత్రి 2 గంటలకు యిచ్చటకు కొలనిన గూడ్సుబండి నుదురుపాడు

గంటల పంచాంగం

సర్వధారి సం॥ పౌష శు॥ నవమి
1949 సం॥ జనవరి 8 శనివారం
శు॥ నవమి 24-0 అర్వా 24-0 సూర్యోదయం గం 6-50 అస్తమయం.
శు॥ దశమి జనవరి 9 ఆదివారం
శు॥ నవమి ప 8-21 అర్వా ప 8-11 సూర్యోదయం గం 6-29 అస్తమయం 8-11 ప.

ఆంధ్రపత్రిక

సర్వధారి సం॥ పౌష శు॥ నవమి
శనివారం

కాశ్మీరు కమీషన్ ప్రతిపాదనలు

యుద్ధవిరమణ జరిగినప్పటి నుండి, జనవాక్యమువలన సంస్థాన భవిష్యత్తు నిర్ధారణ యగువరకు, ఒక్క గిల్జిట్‌ను మినహాయించి జమ్ము, కాశ్మీర్ అంతటను సంస్థాన ప్రభుత్వ అధికారమునే స్థాపించుటకు సమ్మతించిన కాశ్మీరు కమీషను, డాక్టరు లోజానో చేసిన క్రొత్త ప్రతిపాదనలద్వారా, రెండు అధికారవర్గములు నేర్పాటు చేయుట విపరీతముగ నున్నది. యుద్ధవిరమణ జరిగినవెంటనే సంస్థానమునకు చెందనివారందరు జమ్ము, కాశ్మీర్‌నుండి వెళ్లిపోవలెనని, పాకిస్తాన్, ఆజాద్ కాశ్మీర్ సేనల ఉపసంహారము జరుగవలెనని, అందువలన శత్రువిముక్తమైన ప్రాంతములపై తిరిగి సంస్థానప్రభుత్వాధికారమే ఏర్పడవలెనని భారత ప్రధానామాత్యుడు 1948 ఆగస్టు 20-వ తేదీన కాశ్మీరు కమీషన్‌కు స్పష్టముచేసియుండెను. సంస్థానమునందు మరొక అధికారమును గుర్తించుటకు తమకుఅధికారములేదని ఆసమయమున కాశ్మీర్ కమీషను అంగీకరించియుండెను. కాని మొన్న కాశ్మీర్ కమీషన్ విడుదలచేసిన ఆగస్టు 13 తీర్మాన అనుబంధమునందలి నాల్గవ క్లాజుకు చెందిన రెండవ షరతులో ప్రస్తుతము శత్రు ఆక్రమణ యందున్న సంస్థానభాగములోని సేనల ఉపసంహారము స్థానికాధికారులతో ప్లెబిసైట్ అధికారి, కాశ్మీర్ కమీషన్ సంప్రతింపులు జరిపి నిర్ణయించునని గలదు. ప్రస్తుతము శత్రు ఆక్రమణయందున్న భాగములలోని స్థానికాధికారులు పాకిస్థాన్, ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వములకు చెందినవారే యగుదురు. ఈవిధముగ కాశ్మీరు కమీషను సంస్థానమునందు జనవాక్య నిర్ధారణకు పూర్వమే రెండు ప్రభుత్వములను ఏర్పాటు చేసెను. భారత ప్రభుత్వ మీ ఏర్పాటు కెందుకు అంగీకరించెనో తెలియదు.

సంస్థానమునకు అంతటికి నియమింపబడనున్న ప్లెబిసైట్ అధికారి కమీషన్ సూచనప్రకారము భాంధనముగ జమ్ము, కాశ్మీర్ ప్రభుత్వముచే నియమింపబడినను, ఆ తరువాత ఆ అధికారి నియమించు ఉద్యోగుల విషయములోగాని, ఆ ఉద్యోగి అనుసరించు కార్యక్రమములోగాని సంస్థాన ప్రభుత్వమున కట్టి ప్రమేయము ఉండదు. సంస్థానమునందలి "అన్ని అధికార చర్యలు బట్టి ప్లెబిసైట్ అధికారితో సహకరించవలెనని కమీషను క్రొత్త ప్రతిపాదనలు సూచించినది. ఈ సహకారము నిర్ధారణకు సంబంధించినంతవరకు సంస్థానమును రెండు ప్రాంతములుగ విభాగమైనట్లు అంగీకరించినట్లు తప్పదు.

సంస్థాన ఉత్తర ప్రాంతమునకు యుద్ధ విరమణానంతరము శాంతి భద్రతలు కాపాడుటకు తమ సేనలను పంపవలసి యుండునని భారత ప్రధానామాత్యుడు ఆగస్టు 20-వ తేదీన కాశ్మీరు కమీషన్‌కు స్పష్టము చేసెను. తామా విషయము ఆలోచించలేదని, ఆగస్టు 13-వ తేదీ తీర్మాన రెండవ భాగము అనులు చేయునపుడా విషయము పరిశీలించవచ్చునని చెప్పి, భారత ప్రధానామాత్యుని వాదమును కమీషనుసభ్యులు అంగీకరించియుండిరి. ఈ క్రొత్తప్రతిపాదనలలో ఈప్రసక్తి కన్పించదు.

మరొక ప్రధాన విషయము నందు ఆగస్టు 13-వ తేదీ తీర్మాన మునకును, ఈ క్రొత్తప్రతిపాదనలకును విశేష వ్యత్యాస మున్నది. మొదటి తీర్మానమునం దెచ్చటను జమ్ము, కాశ్మీరు సంస్థానము భారత సమితిలో చేరుట లేక పాకిస్థాన్ అధినివేశములో కలియుట అన్నవిషయమై జనవాక్య నిర్ధారణ జరుగునని సూచించి యుండలేదు. "సంస్థానభవిష్యత్తును నిష్పాక్షికమైన న్యాయమైన పరిస్థితులలో జనవాక్యము నిర్ధారణ చేయును" అని మాత్రమే ఉండెను. జూన్ 3 పథకమునను సరించి పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రమున జనవాక్య నిర్ధారణ విషయమున ఇట్టిసమస్యయే ఏర్పడినది. మతసూత్రములు ననుసరించి జనవాక్యనిర్ధారణ జరుగ నున్నది కనుక తాము బహిష్కరించుచుంటిమని కాంగ్రెసువారు పలుమారు ప్రకటించి యుండిరి. తిరిగి ఇపుడు కాశ్మీరునందు అదే సూత్రమునను సరించి జరుగనున్న జనవాక్య నిర్ధారణలో భారతప్రభుత్వ మెట్లు పాల్గొనునో తెలియదు. తీర్మానమున కనుబంధముగ తయారైన సూత్రములు అసలు తీర్మానాంశములకు విరుద్ధముగ నుండుట విచిత్రముగ కన్పించును.

కాశ్మీరు కమీషను జనవాక్య నిర్ధారణ, యుద్ధవిరమణ మొదలైన సమస్యలపై నిర్ణయమునకు వచ్చుటకు పూర్వము జమ్ము, కాశ్మీర్ సంస్థానముపై అధికార మెవరిది. ఇపుడున్న ప్రభుత్వమును జమ్ము, కాశ్మీరు ప్రభుత్వముగ పరిగణించుటా? లేదా? అనువిషయములను పరిష్కరించవలసి యుండెను. జమ్ము, కాశ్మీర్ ప్రభుత్వాధికారమును కమీషన్ గుర్తించినట్లు ఆగస్టు 25-వ తేదీన భారత ప్రధానమంత్రికి కమీషన్‌వారు వ్రాసిన లేఖవలన స్పష్టమగుచున్నది. తదనుగుణముగ ఆ ప్రభుత్వయాజమాన్యమున, సమితి అధికారి పర్యవేక్షణ క్రింద జనవాక్యనిర్ధారణ జరుగుట భావ్యము; ఉచితము.

ఇండోనేషియా సమస్య

డచ్ అధికారులతో రాజీ సంప్రతింపులు ప్రారంభించుటకు రిపబ్లికన్ ప్రభుత్వము ప్రకటించిన షరతులు అంగీకరించుటకు సాధ్యం కానివి గాదని హేగ్ వర్గములు ప్రకటించిన తరువాత హాలెండ్ రాజీ జావాలియానా చేసిన ప్రసంగమును పరిశీలించిన, డచ్ ప్రభుత్వ వైఖరి, విభాసమునం దెట్టి మార్పు వచ్చియుండలేదని స్పష్టమగుచున్నది. ఇతఃపూర్వము ప్రకటితమైన డచ్ లక్ష్యములకు జావాలియానా చేసిన మొన్న వెల్లడించిన లక్ష్యములకు పెట్టి వ్యత్యాసము లేదు. ఇండోనేషియా సమస్య పరిష్కారమునకు సంబంధించినంతవరకు ఇండోనేషియా ప్రభుత్వ ప్రతినిధులు ఏమి చేయగలరు? ఏమి చేయకూడదు? అనునదియే ప్రధాన సమస్య. ఇండోనేషియా ప్రభుత్వ ప్రతినిధులు సంప్రదింపులు జరుపుటకు ఆమోదించినట్టి నూతనరాజ్యాంగ సూత్రములు ననుసరించి తయారు చేయబడునని తెలియుచున్నది. అనగా వాటిని రద్దుచేయుటలో ఈ కింది సూత్రములు అనుసరించబడునన్నమాట.

(1) భారతదేశపాలకుడు కాకపోయినను, లేక సువిశ్వాంచల్యము కలిగినవని ఒక సక్రమన్యాయస్థానము నిర్ణయించినను, ఆ వ్యక్తికి వోటింగుహక్కు ఉండదు.

(2) రాష్ట్రపతి వయసును లెక్కించునపుడు 1949 జనవరి 1 వ తేదినాటి వయసును లెక్కించవలెను.

(3) 1948 మార్చి 31 వ తేదీతో అంతమయే ఆర్థిక సం॥లో కనీసము 180 రోజులైనను వోటరు తన నివాసజనవర్గములో నివసించి ఉండవలెను. అట్లు నివసించి ఉండనిచో అతని నా నివాసజనవర్గములో వోటరుగా లెక్కించరాదు. ఒక వ్యక్తి తాను వెనుక నివసించిన ప్రాంతములో కల్లోలములు ప్రబలుటచే భారతదేశ ప్రాంతములకు వచ్చినయెడల, తానే ప్రాంతములో స్థిరముగా నివసించు దలచుకొనెనో ప్రభుత్వమునకు తెలియజేసిన, అతనికా ప్రాంతములో వోటింగుహక్కు ఇవ్వబడును.

ప్రస్తుతప్రభుత్వం సాధ్యమైనంతవరకూ అధికారములో ఉండవలెనన్న ఉద్దేశంతో ఎన్నికలను వీలయినంత వెనుకకు పెట్టప్రయత్నిస్తున్నదని ప్రతికూల పక్షము వారు పదేపదే ఆరోపించుటవలన, నెదర్లాండ్ ప్రభుత్వం ఎన్నికలు ఎంతమీద్రగా జరుగుకాలాదని కోరుతున్నది.

(యు. ప్రె.)

గాంధిజీ వర్ధంతి

ఢిల్లీ కాంగ్రెస్ కార్యక్రమం

న్యూఢిల్లీ, జనవరి 6: జనవరి 30 వ తేదీన గాంధీజీ మృతివార్షికోత్సవములను జరుపుటకు ఢిల్లీరాష్ట్ర కాంగ్రెస్ సంఘం నిశ్చయించి ఈకింది ప్రకటనచేసినది:

"జనవరి 30 వ తేదీన రాజఘాట్‌లో గాంధిజీకి సంబంధించిన చిత్రపటములనూ, చిత్రపటములనూ, ఫోటోగ్రాఫులను, విగ్రహములనూ ప్రదర్శించుటకు నిశ్చయించబడినది. ఆ ప్రదర్శనము తరువాత 15 రోజులవరకూ జరుగుచు ఉండబడును. ఈ ఏర్పాటులకుచేయుటకుబాధ్యులకలవారితో ఒక సంఘం ఏర్పరచబడినది. ఈ ప్రదర్శనం జయపూర్‌లో హర్షోదయ ప్రదర్శనం అనే పేరుతో మండపంలో పద్ధతిమీద ఏర్పాటుచేయబడును. బాబూ మండపం అన్ని విధాల జయప్రదంగాఉన్నది.

ఈ ప్రదర్శన 240 అడుగుల చదరంగల ఒక పందిరిలో ఏర్పాటుచేయబడును. ఈ పందిరినీ, ప్రదర్శన ఏర్పాట్లను, శాంతి నికేతనంలో శిక్షణపొందిన నిపుణులు నిర్వహించెదరు. కాలాధ్యక్షత తక్కువ అయినప్పటికీ, ప్రదర్శన యోగ్యతనస్తువు లున్నవారందరూ వాటినిపంపి సాయపడగలరని విజ్ఞప్తిచేస్తున్నాము."

చిత్రాలు, ఫోటోగ్రాఫులు, గాంధీజీ జీవితానికి సంబంధించిన గ్రంథాలు, పంపవలసిన చిరునామా సంఘం విజ్ఞప్తిచేసినది. ఎవరు పంపుచున్నదీ సరిగా పంపకూడదని, మండలము, జిల్లా, లేక రాష్ట్రాన్ని బట్టి సంఘాలద్వారా పంపవలెనని ఆ ప్రకటన హెచ్చరిస్తున్నది. ఈ క్రొత్త ప్రత్యుత్తరాలు, హర్షోదయ ఎగ్జిబిషన్ సమితి, నెం 7, జంతర్ మంతర్ రోడ్, న్యూఢిల్లీ, అనే చిరునామాకు వ్రాయవలెను.

న్యూఢిల్లీ, జనవరి 6: కనుచిన రెండు రోజులలో ఢిల్లీలో విపరీతమైన శీతగాలికి, జనం గడగడలాడి పోయారు. మొత్తం ఆగ్రగణ్యక్తులు మరణించారు.

నూత్న రాజ్యాంగాను సారం ఏడాదిలో ఎన్నికలు

రాజ్యాంగపరిషత్తు సారధ్యసంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 6: 1950 వ సం॥లో సాధ్యమైనంత త్వరగా సార్వజనీన ఎన్నికలు జరుపవలెనని రాజ్యాంగపరిషత్ సారధ్యసంఘం నిన్న ఇక్కడ జరిగిన ఒక ఆత్మీయతల సమావేశంలో తీర్మానించినదని ఇండియన్ యునైటెడ్ ప్రెస్‌కు తెలుస్తున్నది. ఈ సమావేశానికి ప్రధాని నెహ్రూ, సర్దార్ పటేల్‌లు హాజరయిరి. ఈ విషయమై సారధ్యసంఘం మీ క్రింది తీర్మానమును రాజ్యాంగపరిషత్తు ప్రస్తుతసమావేశములో ప్రతిపాదించుటకు నిశ్చయించినది:

"1950 వ సం॥లో సాధ్యమైనంత త్వరలోనూతన రాజ్యాంగము ననుసరించి శాసనసభలకు ఎన్నికలు జరుపుటకు తగిన సన్నాహములను చేయవలెననియూ, వోటర్ల పట్టికలను తయారు చేయవలెననియూ, తత్సంబంధమైన అధికారులకు ఉత్తరువులిచ్చుటకు రాజ్యాంగపరిషత్తు తీర్మానించుచున్నది."

వోటర్ల పట్టికలు, రాజ్యాంగ పరిషత్తు ఆమోదించినట్టి నూతనరాజ్యాంగ సూత్రముల ననుసరించి తయారు చేయబడునని తెలియుచున్నది. అనగా వాటిని రద్దుచేయుటలో ఈ కింది సూత్రములు అనుసరించబడునన్నమాట.

(1) భారతదేశపాలకుడు కాకపోయినను, లేక సువిశ్వాంచల్యము కలిగినవని ఒక సక్రమన్యాయస్థానము నిర్ణయించినను, ఆ వ్యక్తికి వోటింగుహక్కు ఉండదు.

(2) రాష్ట్రపతి వయసును లెక్కించునపుడు 1949 జనవరి 1 వ తేదినాటి వయసును లెక్కించవలెను.

(3) 1948 మార్చి 31 వ తేదీతో అంతమయే ఆర్థిక సం॥లో కనీసము 180 రోజులైనను వోటరు తన నియోజకవర్గములో నివసించి ఉండవలెను. అట్లు నివసించి ఉండనిచో అతని నా నియోజకవర్గములో వోటరుగా లెక్కించరాదు. ఒక వ్యక్తి తాను వెనుక నివసించిన ప్రాంతములో కల్లోలములు ప్రబలుటచే భారతదేశ ప్రాంతములకు వచ్చినయెడల, తానే ప్రాంతములో స్థిరముగా నివసించు దలచుకొనెనో ప్రభుత్వమునకు తెలియజేసిన, అతనికా ప్రాంతములో వోటింగుహక్కు ఇవ్వబడును.

ప్రస్తుతప్రభుత్వం సాధ్యమైనంతవరకూ అధికారములో ఉండవలెనన్న ఉద్దేశంతో ఎన్నికలను వీలయినంత వెనుకకు పెట్టప్రయత్నిస్తున్నదని ప్రతికూల పక్షము వారు పదేపదే ఆరోపించుటవలన, నెహ్రూ ప్రభుత్వం ఎన్నికలు ఎంతమీద్రగా జరుగుకాలాదని కోరుతున్నది.

(యు. ప్రె.)

జపాన్‌లో సమ్మెల నిషేధం

మెకార్థర్‌పై రష్యా ఆరోపణ

వాషింగ్టన్, జనవరి 6: జపాన్‌లో మిత్రరాజ్యాల సర్వసేనాధిపతి జనరల్ మెకార్థర్, ప్రభుత్వోద్యోగులు సమ్మెచేయరాదని నిషేధించుట, ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యయని, రోమునుండి రష్యా నేడు ఆరోపణ చేసినది.

ఇతర ఆగ్నేయాసియాలో రష్యా రాయబారి ఆర్కాడీ గరూస్కీ (రష్యాప్రాధాన్య సంఘంలో వీటో ప్రయోగించడానికి నూతన మచూరియా ప్రాధాన్య సంఘం యిచ్చిన పథకము చేసిన నిర్ణయము పరిశీలించడానికి సిద్ధమని విలేకరులతో అన్నట్లు తెలియవచ్చినది. ఇదివరకు మన్చూరియా అమెరికాలోని చిత్రాలు ఇచ్చిన పథకము ఆమోదించిన పిదప మరియు ఆ పథకం అమలుపరచుటకు ఆ పథకం ఏర్పరచినట్లు తెలియవచ్చినది.

కాశ్మీరు కమిషన్ కొత్త ప్రతిపాదనలు

1 వ పేజి తరువాయి

మన్నారని ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వములు కమీషన్‌కు తెలియజేసినవి. ఆగస్టు 13 వ తేదీన చేసినతీర్మానమునకు ఈ ప్రతిపాదనలు అనుబంధముగా పరిగణించవలసియున్నవి. కొత్త ప్రతిపాదనలపై అంగీకారము కుదిరిన పిమ్మట ఉభయ ప్రభుత్వములు కాశ్మీర్‌లో తమ సైన్యములకు యుద్ధమును నిలిపివేయవలసినదిగా ఉత్తర్వులు చేసినవి. 1949 జనవరి 1 వ తేదీ రాత్రి 11 గం. 59 ని. కు ఈ ఉత్తర్వులు జరుపబడెను. కాశ్మీర్ సమస్య సామరస్యంగా పరిష్కరించుకొనుటకు ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వములు చేయుచున్న కృషి ప్రశంసార్హమైనది. ఉభయ ప్రభుత్వములు, అంగీకారం కుదిరిన మరుక్షణమే, తమ సైన్యములకు యుద్ధవిరమణ ఉత్తర్వును జారీచేసినవి. అన్నిటికంటే ఇదే ఎక్కువ సమర్థమైన అంశం. కాశ్మీర్ కమీషన్ జనవరి 5 వ తేదీన లేక్ సక్సెస్‌లో సమావేశమై ఈ క్రింది విధంగా తీర్మానించెను:— ఈ దిగువపొందుపరచిన సూత్రములను అనుసరించి కాశ్మీరులో జనవాక్యనిర్ధారణ జరుపవలెనని కమీషన్ చేసిన ప్రతిపాదనకు ఇండియా ప్రభుత్వం డిసెంబరు 23 వ పాకిస్తాన్ ప్రభుత్వం డిసెంబరు 25 న, అంగీకారం తెలియజేసినవి.

(1) జమ్ము కాశ్మీర్ సంస్థానం ఇండియాలో చేరవలెనా? లేక పాకిస్తాన్‌లో చేరవలెనా? అన్న విషయమును ప్రజాస్వామ్య పద్ధతిని అనుసరించి నిర్బంధరహితమైన జనవాక్యంద్వారా తేల్చుకోవలెను.

(2) 1948 ఆగస్టు 13వ తేదీ తీర్మానంలో ఒకటి రెండు భాగాలలో చెప్పిన ప్రకారం, యుద్ధవిరమణకు స్థిరమైన ఏర్పాట్లుజరిగి, పూర్వరంగం అంతాసిద్ధం కాగానే, ప్లెబిసైట్ ఏర్పాటుచేయబడును.

(3) (i) ఐక్యరాజ్యసమితి కార్యదర్శి కాశ్మీర్ కమీషన్‌తో సంప్రతించి వారి అంగీకారంతో జనవాక్యనిర్ధారణకు ఒక నిర్వాహకుణ్ణి నియమించును. ఇతడు అంతర్జాతీయంగా పేరు ప్రతిష్ఠలుండి అన్ని పక్షములకు విశ్వాసపాత్రుడైనవాడుగా ఉండవలెను. వ్యవహార మర్యాదను అనుసరించి జమ్ము కాశ్మీర్ ప్రభుత్వం చేతి మీదుగానే ఈ నియామకం జరుగుతుంది.

(ii) ప్లెబిసైట్‌ను నిర్బంధ రహితంగా నిష్పక్షపాతంగా జరపగలందులకై నిర్వాహకునికి అవసరమైన అధికారాలన్నీ జమ్ము కాశ్మీర్ ప్రభుత్వం ఇస్తుంది.

(iii) కావలసిన ఉద్యోగిబృందాన్ని పరిశీలకులను నియమించుకోడానికి నిర్వాహకునికి అధికారం ఉంటుంది.

(4) (i) ఆగస్టు 13 వ తేదీ తీర్మానంలోని మొదటి రెండుభాగాలు అమలు జరిగి సంస్థానంలో శాంతిపరిస్థితులు ఏర్పడిన తర్వాత ఇండియా ప్రభుత్వము రెండు కక్షయా సంస్థాన ప్రభుత్వము రెండు కక్షయా సాయుధ సైన్యములను ఎక్కడనిలిపి ఉండవలెనో నిర్ణయించడం అవుతుంది. కాశ్మీర్ కమీషనూ, నిర్వాహకుడూ ఇండియా ప్రభుత్వంతో సంప్రతించి ఈ నిర్ణయమును చేయుదురు. సంస్థానమురెండు కక్ష భద్రతకు, ప్లెబిసైట్ రెండు కక్ష సక్రమ నిర్వహణకు భంగంకలగని రీతిగా ఈ ఉపసంహరణ జరుగుతుంది.

(ii) ఇకపోతే, ఆగస్టు 13 వ తేదీ తీర్మానంలో రెండుభాగంలో A (2) లో చెప్పిన ప్రాంతం విషయం. ఈ ప్రాంతంలోని సైన్యములను ఎక్కడికి తరలించాలి అన్న విషయాన్ని కమీషనూ నిర్వాహకుడూ స్థానికాధికారులతో సంప్రతించిన మీదట నిర్ణయించెదరు.

(5) ప్లెబిసైట్ నిర్వహణలో సంస్థానంలోని పౌర పోలీసాధికారులు ప్రధాన రాజకీయవర్గాలు నిర్వాహకునితో సహకరించి తీరవలెను.

(6) (i) సంఘర్షణల మూలంగా సంస్థానంవిడిచి వెళ్ళిపోయినవారి నందరినీ సంస్థానానికి తిరిగివచ్చి జనవాక్య నిర్ధారణలో పాల్గొనవలసిందని ఆహ్వానించడమనగా. కొందరికుల పుస్తకాలమనమునకు సౌకర్యములు కల్పించేనిమిత్తం విడివిడిగా ఇండియా పాకిస్తాన్ ప్రతినిధులతో కూడిన రెండు సంఘములు నియమించబడును. ఈ సంఘములు ప్లెబిసైట్ నిర్వాహకుని పర్యవేక్షణలో పనిచేయగలవు. ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వములు సంస్థానాధికారులు నిర్వాహకునికి ఈ కార్యక్రమంలో సంపూర్ణంగా తోడ్పడవలెను.

(ii) ఆగస్టు 13 వ తేదీ తీర్మానాల సంస్థానంలో అక్రమ ప్రవేశజనాలకోసం ప్రవేశించిన వారిందరినీ సంస్థానం విడిచివెళ్ళిపోవలసిందిగా ఆదేశించడం అవుతుంది.

(7) (i) ప్లెబిసైట్ లో పాల్గొనాలనే పోటీలో ఉన్న ప్రలోభం ద్వారాగాని ఇతర విధంగాగాని అక్రమమైన ఒత్తిడి రాకుండా చేయవలెను. సంస్థానంలోని అధికారులు ఇందుకు పూనుకోవలెను.

(ii) సంస్థానంలోని ఏ రాజకీయ పక్షమైనా న్యాయబద్ధంగా తన కార్యకలాపాలు నిర్వహించుకోవలెనా? పాకిస్తాన్‌లో చేరవలెనా? అన్న విషయము మీద తుది నిర్ణయం చేయకుండా ప్రతివారూ తమతమ అభిప్రాయములను స్వేచ్ఛగా వ్యక్తము చేయవచ్చును. అందరికీ వాక్, ప్రచారతా, సమావేశ స్వాతంత్ర్యాలు ఉండును. సంస్థానంలో ఒకచోటనుంచి ఇంకోచోటుకు స్వేచ్ఛగా ప్రయాణం చేయవచ్చును.

(iii) రాజకీయ ఖైదీలందరూ విడుదల చేయబడుదురు.

(iv) సంస్థానంలోని వివిధ ప్రాంతాలలో అల్పసంఖ్యాక వర్గాలకు సంపూర్ణ రక్షణ ఇవ్వబడును.

(v) అక్రమంగా ఎవ్వరినీ దండించం జరగదు.

(8) ప్లెబిసైట్ నిర్వాహకుడు కోరిన ఏ విషయంలోనైనా కమీషన్ సలహా సహకారాలు అడుగుచున్నను. కమీషన్ ప్లెబిసైట్ నిర్వాహకునికి కర్తవ్యం గురించి ఆదేశాలు ఇవ్వవచ్చును.

(9) ప్లెబిసైట్ పూర్తి అయిన తర్వాత నిర్వాహకుడు జనవాక్య నిర్ధారణ ఫలితాన్ని కమీషన్‌కూ సంస్థాన ప్రభుత్వమునకూ తెలియజేయవలెను. ప్లెబిసైట్ నిర్బంధరహితంగా జరిగింది లేనిదీ కమీషన్ ఆ తర్వాత భద్రతామండలికి తెలియజేస్తుంది.

(10) యుద్ధవిరమణ సంధి ఒడంబడిక మీద సంతకాలు అయిన తర్వాత ఆగస్టు 13 వ తేదీ తీర్మానంలో 3 వ భాగంలో చెప్పిన ప్రకారంగా సంప్రతింపులు జరిపి, ఇంకా తక్కిన నూత్నవిషయాలన్నిటినీ నిర్ధారణ చేయడం అవుతుంది. ప్లెబిసైట్ నిర్వాహకుడు కూడా ఈ సంప్రతింపులలో పాల్గొనును.

ఆగస్టు 13 వ తేదీ తీర్మానంలోనూ, పై చెప్పిన ప్రతిపాదనలలోనూ సూచించిన కార్యక్రమాన్ని నిర్వర్తించడం కోసం కాశ్మీర్ కమీషన్ అనతికాలంలోనే ఇండియా ఉపఖండానికి తిరిగి వచ్చుటకు నిర్ణయించినది.

డాక్టర్ లోజానో సేవాప్రశంస

లేక్ సక్సెస్, జనవరి 6: ఐక్యరాజ్య సమితివారి ఇండియా పాకిస్తాను కమిషను వారు నేడు మరల సమావేశమై ఈ క్రింది ప్రకటన చేసిరి.

"కొలంబియా ప్రతినిధి డా॥ లోజానో తాను న్యూఢిల్లీ లోనూ, కరాచీలోనూ ఇండియా పాకిస్తాను ప్రభుత్వములతో సంభాషించి, జమ్ము కాశ్మీరు సంస్థానను ఇండియాతోగాని పాకిస్తానతోగాని చేరుటకుగాను ప్లెబిసైటుద్వారా జనవాక్య నిర్ణయము చేయ లేనని ఐక్యరాజ్యసమితి కమిషనువారు చేసిన సూచనలకు ఉభయ పక్షములను ఒప్పించినట్లు నివేదించెను. డా. లోజానో తన కర్తవ్యమును నేర్పుతోనూ తీక్ష్ణతోనూ వ్యవహరించినందుకు అభినందనీయుడు.

కమిషను అధ్యక్షుడు, అమెరికాయు బారియు అయిన క్లార్ కుడిల్ భద్రతామండలి అధ్యక్షుడైన జనరలు మక్నాటన్ (కెనడా)ను నేడు కలిసికొనును.

కాశ్మీరు ప్లెబిసైటు పర్యవేక్షణకు పాకిస్తాను మంత్రి

కరాచీ, జనవరి 6: ఇటీవలనే పాకిస్తాను ప్రభుత్వములో పోర్టుఫోలియోలేని మంత్రి నవాబ్ ముష్తాక్ అహ్మద్ గుర్మానీ కాశ్మీరు ప్లెబిసైట్ (జనవాక్యనిర్ణయము) పర్యవేక్షించుటకు పాకిస్తాను ప్రతినిధిగా నియమించబడెను. ఆయన రావల్పిండిలో తాత్కాలికముగా మకాముపెట్టి పాకిస్తాను ఆదేశముల ప్రకారము వ్యవహరించును. (యు. ప్రె.)

కాశ్మీర్ ప్లెబిసైటు నిర్వహణ అధికారి

లేక్ సక్సెస్, జనవరి 6: కాశ్మీర్‌లో జరుగవలసియున్న జనవాక్య నిర్ధారణకు నిర్వాహకుడుగా జనరల్ ఐసెన్ హోవర్ పేరు సూచింపబడినదని వార్తలు అమెరికన్ అధికారులు నేడు ఖండించిరి.

పాకిస్తాన్ ప్రభుత్వము జనరల్ ఐసెన్ హోవర్ నిర్వాహకుడుగ కంగీకరించినదని కరాచీనుండి వచ్చిన వార్తపై వారు వ్యాఖ్యానించుచు పైరీతిగా ఖండించిరి.

కొలంబియా విశ్వవిద్యాల యాధ్యక్షుడైన జనరల్ ఐసెన్ హోవర్ నేడు న్యూయార్కులో లేదుకాని అతని సన్నిహితుడొకడు "యీ నిర్వాహక మునకు ఐసెన్ హోవర్ అంగీకరించుట అసంభవం" అని అన్నాడు.

ఉభయ సేనా నాయకుల సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 7: పాకిస్తాను సేనలు వెంటనే కాశ్మీరుప్రభుత్వపు కొంతభాగాలు జనవరి 15 లోగా తాము ఆక్రమించిన ప్రాంతములను ఖాళీ చేయునటనీ ఇక్కడి పైకేంద్రము ప్రకటించెను.

ఇది జరిగిన అనంతరము కాశ్మీరులోని "అవసరము ఇండియా, పాకిస్తాన్ సేనలు వెంటనే ఖాళీ చేయుట. ఇదే వెంటనే జనవరి ఆఖరులోగా ప్రారంభమగును.

రాజమండ్రి విద్యుచ్ఛక్తి సఫలయి

ప్రభుత్వం స్వాధీనపర్చుకొనుటకు సంసిద్ధత

చెన్నపట్నం, జనవరి 7: రాజమండ్రిలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, సరఫరా శాఖలన్నిటినీ కార్పొరేషన్‌వారు ఒప్పగించుటకు అంగీకరించినచో ప్రభుత్వం స్వాధీనపరుచుకొనుటకు సిద్ధముగా నున్నదని మద్రాసు ప్రభుత్వము కార్పొరేషన్ వారికి తెలియపరిచినది. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి రాజమండ్రిలో తృప్తికరముగా లేనందున, ఉత్పత్తిని స్వాధీనపరుచుకొని, సరఫరా తనకు విడిచిపెట్ట లసినదని కార్పొరేషన్‌వారు ఇదివరలో కోరినారు. ప్రభుత్వం దీనికి పై సమాధానమునిచ్చినది. రాష్ట్రమంతటా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సరఫరాలను ప్రభుత్వం స్వాధీనపరుచుకొనుటకు నిశ్చయించినది. ఈ సందర్భములో ప్రభుత్వం శాసనసభలో ఒక శాసనమును ప్రవేశపెట్టనున్నది. ఇలాగేనే రాజమండ్రిలో విద్యుచ్ఛక్తిని ప్రభుత్వం స్వాధీనపరుచుకొనుటకు అంగీకరించుచున్నది.

జనవరి 10న జమ్మూలో పాకిస్తాను ఇండియా సేనలకు చెందిన అగ్రనాయకులు సమావేశమై, యుద్ధ విదళితమైన సంస్థాన ప్రాంతమున శాంతి నెలకొని, ఐక్యరాజ్య కమిషనువారు నిర్వహించు ప్లెబిసైటు న్యాయబద్ధముగా కొనసాగుటకు అవసరమగు పరిస్థితులుకల్పించనున్నారు.

జమ్ము సమావేశములో ఇండియా తరఫున పాల్గొనుచున్నవారు: లెఫ్టినెంటు జనరలు రాయ్‌బూచర్ (సేనానాయకుడు) లెఫ్టినెంటు జనరలు కరియప్ప (కాబోవు సేనానాయకుడు), మేజరు జనరలు కుల్వంత సింగ్, లెఫ్టినెంటు జనరలు రసెల్.

ఇవే హోదాలు గల వారు పాకిస్తాను తరఫున కూడా సమావేశములో పాల్గొందురు.

కాశ్మీర్ సంధికి మైసూరు శాసనసభ సంతోషం

బెంగళూర్, జనవరి 6: కాశ్మీర్ సంధిపై తమ సంతోషమును ప్రకటించుచూ మైసూరు సంస్థాన శాసనసభలో నేడొక తీర్మానము చేయబడినది. ప్రధానమంత్రి తీర్మానమును ప్రవేశపెట్టుచూ 'వెంటనే శాంతిభద్రతలు నెలకొల్పబడగలవని ఆశించుచున్నా ననిరి.'

హైదరాబాదు సమస్యను అంత సులభముగా పరిష్కరింపగలిగినందుకు భారత ప్రభుత్వమును అభినందించుచూ మరియొక తీర్మాన మంగీకరింపబడినది. నారాయణ జిన్నామృతికి సంతాపము నెలియుచ్చుచూ వేరొక తీర్మానము చేయబడినది.

మైసూరునుండి మద్రాసు, బొంబాయి రాష్ట్రములకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయు విషయములుగూడ నేడు చర్చింపబడినది. మద్రాసు రాష్ట్రమునుగూర్చి యింకను ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచున్నవని పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రి హెచ్. సిద్దయ్యగారు తెల్పిరి. బొంబాయి రాష్ట్రమునకు 5000 హెచ్.పి. విద్యుచ్ఛక్తిని సరఫరా జేయుటకు ఒక ఒడంబడిక జరిగినదనియూ అదనపు సప్లయిలనుగూర్చి యింకనూ సంప్రతింపులు జరుపబడుచున్నవనియూ ఆయన తెల్పుచున్నాడు. ఇప్పుడు సప్లయి చేయుటకు అంగీకరించిన విద్యుచ్ఛక్తికి ఒకటేటు నిర్ణయింపబడగలదనియూ అదనపు సరఫరాలు ఆటేటు నిర్ణయముపై ఆధారపడి యుండగలవనియు తెల్పిరి. ఈ విద్యుచ్ఛక్తి అమ్మకములవలన సంస్థానమునకు మంచి లాభములు రాగలవట. పెన్నా-కుముద్వతీ జలముల పంపకముగూర్చి రెండు ప్రభుత్వముల ఎంజినీర్ల మధ్యనూ జరిగిన సమావేశాలు ఒడంబడికను రెండు ప్రభుత్వములూ పరిశీలించుచున్నవనికి. నేడు ఆర్థిక మంత్రి కే. టి. భాష్యంగారు ఇట్లు ప్రకటించిరి. ద్రవ్యోల్బణము నరికట్టుటకు కేంద్రప్రభుత్వము కొన్ని సూచనలనుపంపియున్నది. ఇందు కొన్ని లోపరహితమేమోనని మనము లోనున్నవి. అంగీకారయోగ్యమైనవి.

1. ఆదాయములను పెంచి మిగులుబడ్జెటును రచనాసరిచేయవలెను.

2. ప్రధానోత్పత్తులకు సంబంధించినయితే, నిర్మాణకార్యక్రమముల నాపవలెను.

3. ధాన్య, వస్త్రాదులవంటి కంట్రోళ్లు విధింపవలెను.

4. నేరింపు పర్చిసికెట్ల విధానమును ప్రోత్సహించవలెను.

5. అనుదినపన్నులకు పాలనాయములు ఏర్పాటు పెట్టబడుటకు ప్రోత్సాహము పరచవలెను.

"మైసూరు ఆర్థిక స్థితిగతులను పరిశీలించుటకు ఒక ప్రత్యేకాధికారి నియమింప

ఇండోనీషియా ప్రతిష్టంభన పరిష్కారానికి డచ్ పథకం

త్వరలో ఫెడరల్ ప్రభుత్వం ఏర్పడగలదని నెదర్లాండ్స్ రాణి జూలియానా వివరణ

లండన్, జనవరి 6: కొద్దివారాలలో ఇండోనీషియాలో ఫెడరల్ ప్రభుత్వము ఏర్పడగలదని, దానితరువాత సాధ్యమైనంత త్వరలో నిర్బంధరహితమైన ఎన్నికలు జరుగునని ఆశించుచు, నెదర్లెండ్సు రాణి జూలియానా నేడు హిల్వర్సమ్ రేడియోలో ప్రసంగించినది.

డచ్చివారు నేడు చేసిన ప్రకటన వలన ప్రధాని డ్రీస్ బటేవియాకు వచ్చిన ప్రత్యేక కార్యమేదో కొంత కొంత ఊహించుటకు వీలగుచున్నదని అధికారులకు సన్నిహితులైనవారు చెప్పుచున్నారు.

ఆమె ప్రసంగమునకు కొలది గంటల ముందే డచ్చి ప్రధాని డా॥ విలెమ్ డ్రీస్ విమానములో బటేవియా చేరుకొనెను.

సుమత్రాలోని రిపబ్లికన్ అత్యాసన్న ప్రభుత్వము డచ్చివారితో తిరిగి చర్చలు జరుపుటకు నిన్న తమ మంత్రులను నియమించెను. ఈ మంత్రులు డా॥ డ్రీస్ త్వరలో ఆలోచించునని తెలియుచున్నది.

డచ్చి "పోలీసుచర్య"పై అంతర్జాతీయంగా అశనిపాత విమర్శనలు వచ్చినవి. ఈ విమర్శనలను సమ్మచేయుటకుగాను, త్వరలో ఫెడరల్ ప్రభుత్వమొక దాని నేర్పరచి అందులో ఒకరిద్దరు రిపబ్లికన్ నాయకులనూ చేర్చుకొన్నచో బాగుండునని కూడ బటేవియాలోని అధికారులన్నిహితార్థులు చెప్పుచున్నారు. ఈ విధమైన చర్య భారతప్రధాని పండిట్ నెహ్రూ సమావేశచేయుచున్న ఆసియా రాజ్యాలసభకుగూడ దెబ్బగా పరిణమించగలదు.

డచ్చివారిచే నిర్బంధింపబడిన రిపబ్లికన్ నాయకులను తాను కలిసికొనునో లేదో డా॥ డ్రీస్ చెల్లడింపనిరాకరించెను.

ప్రస్తుత పరిస్థితులలో డచ్చివారితో రిపబ్లికన్ నాయకులు సహకరించుట అత్యంత భయమని బటేవియాలో లభించిన రిపబ్లికన్ అభిప్రాయం తెలుపుచున్నది.

పండిట్ నెహ్రూ జరుపనున్న న్యూఢిల్లీ సమావేశపు ఫలితములకోసం జగుకు స్వేచ్ఛగాను, నిజానికి ఖయిదు చేయబడిన రిపబ్లికన్ నాయకులాత్రుతితో యెదురుచూచుచున్నారని తెలియుచున్నది. ఈలోగా గోరిల్లా యుద్ధం ఉధృతమగుచున్నట్లు వార్తలు —"ఇండోనీషియా రిపబ్లికన్ హాలెండ్ మధ్య నామరాహిత్యం సాధించుటలో అమెరికా ప్రభుత్వం యథాశక్తిగా సహకరించగలదు. స్వయం పరిపాలనాధికారం ఇచ్చుదమని డచ్చివారు హామీ ఇచ్చుచున్నారు. కాబట్టి రిపబ్లికన్ నాయకుల మనస్సులలో ఉన్న సందేహాలు ఇప్పుడు కొంతకు కొంత ఊపశమించుచున్నవి."

కమ్యూనిస్టుల తిరుగుబాటును అణచుటలో రిపబ్లికన్ ప్రభుత్వము ప్రదర్శించిన పట్టుదలను లూయిట్ ప్రశంసించెను. "స్వాతంత్ర్యం సాధించుతోనే జాతీయవాదులను వంచనచేసే పరదేశ ప్రాబల్యాన్ని పరోక్షంగా ప్రవేశపెట్టుటపై ఈ కమ్యూనిస్టులపని ఇండోనీషియాలో శాంతి భద్రతలను నెలకొల్పి స్వతంత్ర ప్రజాస్వామ్య సంయుక్త రాష్ట్రములను నిర్మించుటే తమ లక్ష్యమని ప్రతినిధి భద్రతామండలిలో ప్రకటించియున్నాడు. అడిగాక ఎక్కువ స్వయంపరిపాలనా సాహార్ద సంఘంలోని అమెరికా ప్రతినిధి తమకు సూచించిన పథకాన్ని క్రమంగా ఆచరణలో పెట్టడానికి డచ్చివారు సమ్మతించారు. ముందు తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడుతుందనీ, దాన్లమెంటు రాజ్యాంగము రచించిన తరువాత సంస్థానాధికారమును ప్రభుత్వమునకు సంక్రమింపజేయనెలనీ, అమెరికా ప్రతినిధి డచ్చివారికి లోగడ సూచించి

రిపబ్లికన్‌ల పై డచ్చి వారి ఆరోపణలు

ఆగ్నేయజావాలో బ్లీతార్, దర్దరిపబ్లికన్ సేనలు కమ్యూనిస్టులను కలహకారులుగా నెలలో పట్టుకొని చంపినవనీ, ప్రక్కన్న లూదోబో పట్టణంలో వారు 150 మందిని హతమార్చినవనీ బటేవియా ఆరోపించి రిపబ్లికన్ ప్రకటన నలుపబడినది.

చాల ప్రదేశాలలో డచ్చి సేనలు వచ్చుటకు ముందు రిపబ్లికన్ ఇసానిపార్టీ "మస్జూమీ" కమ్యూనిస్టులను నేరుగా నిర్మూలించుటే తమ లక్ష్యమని డచ్చి ప్రతినిధి భద్రతామండలిలో ప్రకటించియున్నాడు. అడిగాక ఎక్కువ స్వయంపరిపాలనా సాహార్ద సంఘంలోని అమెరికా ప్రతినిధి తమకు సూచించిన పథకాన్ని క్రమంగా ఆచరణలో పెట్టడానికి డచ్చివారు సమ్మతించారు. ముందు తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడుతుందనీ, దాన్లమెంటు రాజ్యాంగము రచించిన తరువాత సంస్థానాధికారమును ప్రభుత్వమునకు సంక్రమింపజేయనెలనీ, అమెరికా ప్రతినిధి డచ్చివారికి లోగడ సూచించి

అమెరికన్ సైన్యము కోరినన్ ఇండోనీషియా అమెరికన్ సైనిక విమానములో ఎగిరి గూడుండి సుమత్రాకు బయలు దేరుచున్నాడు అక్కడ నుండి వాషింగ్టన్‌కు పారిపోనుమములో ప్రయాణమగును.

సౌదీ అరేబియా రాజ్యము వారం వారం జరిపే పత్రికా విలేకరుల సమావేశం నేటి రాత్రి జరుగవలసి యున్నది. కాని అది కారణం లేకుండా రద్దు చేయబడెను

భద్రతామండలి సమావేశం

లండన్, జనవరి 7 భద్రతా మండలి సమావేశము నేటిరాత్రి లేక రేపు వద్ద జరుగును. ఈ సమావేశములో ఇక్కడ ఇండోనీషియా సమస్య చర్చింపబడుచుండగా వచ్చి ప్రధాని విలియం డ్రీస్ ఇండోనీషియాలో రిపబ్లికన్లతో తగా దాను పరిష్కారము చేయుటకు స్వయంగా కృషి చేయుచున్నాడు.

కొలది వారములలోనే ఇండోనీషియాలో ఫెడరలు ప్రభుత్వము (సమాఖ్య ప్రభుత్వము) ఏర్పాటుకాగలదని హాలండు రాణి విల్హెల్మినా రేడియోద్వారా ప్రకటన చేసెను. ఇండోనీషియాలో డచ్చి ప్రభుత్వం సైనికచర్యలను జరుపలేకపోవుటకు ఆ సంతోషము వల్లదింపెను.

డచ్చిప్రధాని డా॥ డ్రీస్ నిన్న టి దినము బటేవియాకు విమానములో వచ్చెను సుమత్రాలోని రిపబ్లికను ప్రభుత్వము సూచించిన మరమ్మతులగూర్చి ఆలోచించును. ఇండోనీషియా వ్యవహారము గూర్చి చర్చించుటకు 20 ఆసియా ఖండ రాజ్యములు ఇండియా ప్రభుత్వముచే ఆహ్వానింపబడెను. ఇంతవరకు 6 రాజ్యాలు ఆహ్వానము అంగీకరించినవి. యీజిప్టు, పరిషియా ఆస్ట్రేలియా, సింహళం, బర్మా, ఆస్ట్రేలియా అంగీకరించెను. ఈ సమావేశం జనవరి 20 తేదిని ఢిల్లీలో జరుగును

ఈ సభకు సయాము హాజరగుటకు సమ్మతించలేదు.

ఇండోనీషియాకు అమెరికన్ వైమానికుల సహాయం

బటేవియా, జనవరి 6 ఇండోనీషియన్లకు ఆయుధాలను చేరవేస్తున్నారన్న నేరంమీద టంగ్కోంగ్ పినాంగ్‌లోని డచ్చి న్యాయస్థానం నిన్న ముగ్గురు అమెరికన్ విమానికులకు శిక్షలువిధించినది. వీరు దీనిపై అపీలుచేసుకొనిరి ఈ కేసు తిరిగి పరిశీలించ లేనని అమెరికా ప్రభుత్వం కోరగా డచ్చి న్యాయస్థానం నిరాకరించినది.

ఆర్.ఎస్.ఎస్. వారి అరెస్టులు

బెల్లారి, జనవరి 7. నిన్న తెల్లవారే సరికి ఈ పట్టణంలో చాల గోడలపై ఆర్.ఎస్.ఎస్. నినాదములు వ్రాయబడి ఉన్నవి. సాయంకాలము 7 గంటకు ఆర్.ఎస్.ఎస్. సభ్యులు నినాదములు చేయుచు, కరపత్రములు పంచిపెట్టుచు ఊరేగిరి. పోలీసులు, వారిలో నలుగురిని అరెస్టు చేసిరి. మంగళవారము పరారీ. పట్టణమంతటా పోలీసు కాపలా కాయుచున్నారు.

తెలంగాణ

తెనాలి, జనవరి 8 ఇచ్చటి మారిసుపేటలో త్రిపురమల్లు నరసింహంగారి యింటిని పోలీసులారు సోదాచేయగా గోటిమిషములు, 10 రివుల తెల్ల కాగితాలు, 7 రకముల కరపత్రములు, యింకా ఎస్.ఎస్.ఎస్. సంఘమునకు సంబంధించిన పుస్తకములు దొరికినవి. సత్యాగ్రహము చేయుటకు సిద్ధముగా నున్నవారిని నరసింహంగారితో సహా 21 మందిని అరెస్టుచేసి గుంటూరు తీసుకొనిపోయిరి.

అరెస్టు - విడుదల

మదరాసు, జనవరి 7 నిన్న సాయంకాలం జార్జిటౌనులో 5 గురు, ఎగ్మూరులో 5 గురు, చూళయిలో 5 గురు నిషేధ సేకులు అరుపులరచుచు ప్రదర్శనములు చేయగా పోలీసులు అరెస్టుచేసి, ఊరవతలకు తీసుకొనిపోయి విడిచిరి

మద్రాసు

మదరాసు, జనవరి 6 వ్యాపారస్థుల సంఘాల కోరికల నిమిత్తమై ఎదురుచూచిరింపయత్నించిన 6 గురు రాత్రి సేవా దళంవారు 5 తేదీ సాయంకాలం అరెస్టు చేయబడిరి. తరువాత వారిలో యిద్దరు [illegible] 4 గురిపై [illegible] కేసులో ఆ రెండు 15 గురు ఈ తేదీ విడుదల చేయబడిరి.

మదరాసు నగరంలో నిర్బంధించబడిన ఎం. పొన్నారంగంగారిని విడుదల చేయమని మదరాసు ప్రభుత్వంవారు ఉత్తర్వు చేసిరి.

టి. వీరభద్రయ్య కేసువిచారణ

టి. వీరభద్రయ్యను, లాంగ్ ప్రెంచిసుపై కమ్యూనిస్టు స్వయం సేవకసంఘ ఉద్యమం సందర్భంలో పోలీసువారు నిర్బంధించిన నేరవిచారణ ఈనెల 14 తేదీ ప్రారంభం కానున్నది. లాంగ్ వీరిని ప్రధాన రాజధాని పేజిస్ట్రేటు కోర్టులో పోలీసులు హాజరుపెట్టగా తాను నిర్దోషినని ప్రకటించగా కేసు విచారణ 24 కు వాయిదా వేస్తూ బెయిలుపై విడుదల చేస్తూ ఉత్తరువు చేసెను.

చైనా యుద్ధంలో అఖరు ఘట్టం

సందిసూచనలను తిరస్కరించిన కమ్యూనిస్టుల సన్నాహాలు

టింట్సిన్ వద్ద భీకరసంగ్రామం

నాన్‌కింగ్, జనవరి 6 చైనా అధ్యక్షుడు చాంగ్-కై-షేక్ నూతన సంధిని రాదనాడు చేసిన శాంతి ప్రతిపాదనను గత రాత్రి కమ్యూనిస్టులు రేడియో ద్వారా తిరస్కరించి పేకింగు మధ్యచైనాలో కమ్యూనిస్టులు త్రోత్తగా ప్రచండ సమరము ప్రారంభించుట తథ్యమని బాగా తెలిసిన పరిశీలకులు భావించుచున్నారు.

ఈ ప్రచండ సమరం జనవరి అంతమునకు ముందు జరుగదనీ, ఆ తరువాత కమ్యూనిస్టులు ముఖ్యనగరాలైన షాంఘైనాన్‌కింగులను పశ్చిమాటి చాంగ్‌సేక్‌ను దక్షిణదిశగా తరిమి వేసేందుకు గాను యాంగ్ట్సీనదిని దాటివచ్చి విజృంభించెదరనీ కూడ భావింపబడుచున్నది.

అధికారిత్యాగాని, అనధికారిత్యాగాని కమ్యూనిస్టుల నుండి ప్రభుత్వానికి ఇంతవరకూ సమాధానమేమీరాలేదు.

కనుక ఈ రేడియో ప్రకటన చాంగ్ ప్రతిపాదనకు కమ్యూనిస్టుల సమాధానంగా తాము పరిగణించుట లేదని, అది ఎవరో విలేఖరి చేసినపనే నని నాన్‌కింగులో ప్రభుత్వప్రతినిధి ఒకడు అన్నాడు.

టింట్సిన్ వద్ద దారుణ యుద్ధం

టింట్సిన్ నగరం చుట్టుపట్టుగాను అధిక సంఖ్యాబలంతో నిలిచిన ప్రభుత్వసేనలపై నేడు కమ్యూనిస్టు ఫిరంగులు, మోర్టారులు త్రాటిలేకరంగా ఎడతెగక వ్రేలిగా 3 వారాలనుండి కమ్యూనిస్టు ముట్టడిలో నలిగిపోవుచున్న టింట్సిన్ నగరం ఇంతటి దారుణమైన గడ్డు పరిస్థితిని ఎదుర్కొనలేదు అని ఎరుగబడుచున్నది.

ఉత్తర చైనాలోని పారిశ్రామిక కేంద్రమైన టింట్సిన్ నగరం చుట్టు ఇంతటా కాలమందగ్రోశిగా ఉన్న యుద్ధమును దక్షిణ శివార్లలో ఉన్న హ్యూటూయ్ అనే చిన్న పట్టణంపై రాత్రి అంతా ఫిరంగులు వ్రేల్చుటంతో కమ్యూనిస్టులు ప్రజ్వలింపజేసిరి. హ్యూటూయ్ కమ్యూనిస్టుల వశమైనదని కొందరు చెప్పుచున్నారు.

హ్యూటూయ్‌లోని కాగితపు కర్మాగారపు ప్రాంతాలనుండి దట్టమైన పొగ గుండుపొగ మేఘాలు మేఘాలుగా టింట్సిన్‌పై వ్యాపించినవి

24 గంటలసేపు కమ్యూనిస్టులు జరిపిన బాంబు వ్రేలుగుండ్ల అనేక స్ఫోటనలు ప్రళయకాలమైనవి. పౌరులతో ప్రజలు ప్రమాదం లేని నగరము చూచినవి

టింట్సిన్ పరిస్థితి విషమంగా ఉన్నదని ఒక విలేకరి ప్రతినిధి ఒప్పుకున్నాడు. కాని ప్రభుత్వాలన్నీ సంతృప్తిగా ఉన్నవని అన్నాడు.

చాంగ్‌పింగ్ నుండి మందకొడిగా ఉన్న మధ్యచైనాలో తిరిగి పోరాటం ప్రారంభమైనదని ప్రభుత్వ వార్తలు తెల్పుచున్నవి.

నాన్‌కింగు, 30 మైళ్లు ఉత్తరంగా ఉన్న చునియన్ వద్దగా, నాన్‌కింగ్ పశ్చిమంగా యాంగ్ట్సీ నది ఉత్తరతీరం [illegible] కమ్యూనిస్టులు చురుగుగా చొచ్చుకు వస్తున్నారని తెలియుచున్నది.

షాంఘైనాలోని ప్రపంచ వ్యవహారాల నిపుణులు, చాంగ్‌సీ కొండకాపు 110 మైళ్లు ఉత్తరంగా ఉన్న సిన్యాంగ్ వద్ద గల పోర్టు ప్రాంతము నుండి నాన్‌కింగ్ అధికారులతో సంప్రదించకుండానే కదలి వేసినట్లు నేడు వార్తలు వచ్చినవి.

టింట్సిన్ నగర మునిసిపల్ సభ్యులు కొందరు కమ్యూనిస్టు సేనాధిపతులను కలిసికొని యుద్ధవిరమణ చేయవలసినదిగా ప్రార్థింపవలసిందిగా కోరుచున్నారని కొందరు [illegible] పత్రిక "రిపబ్లికన్ డెయిలీ న్యూస్" నేటి రాత్రి ప్రకటించినది.

ఉత్తర చైనాలో ప్రత్యేకంగా సంధి చేసుకోవలసినదని ఒక ప్రతినిధి బృందం తమకి ప్రాధాన్యత నిచ్చినందుకు సింసింగ్పాల్ అనే పత్రికను టింట్సిన్ వైద్యాధికారులు సన్మానం చేసిరి.

నేటి రాత్రి ఇద్దరు కమ్యూనిస్టు గూఢచారులు పట్టుకొనబడి ఉరితీయబడిరట.

"చైనా యుదము పట్ల అశక్తుడను"

ట్రిగ్వేలై అభిభాషణ

లేక్ సక్సెస్, జనవరి 6 ఐక్యరాజ్య సమితి ప్రధానకార్యదర్శి, చైనా యుద్ధము పట్ల తాను తీసికొనగల చర్య సంశయాస్పదమైనదనియు, తాను చైనా పరిస్థితిని మార్చుటకు అశక్తుడుగా కనుపడు చున్నాడనియు నేడు తెలిపెను.

నెగెవ్‌లో యుద్ధ విరమణ

(1-వ పేజి తరువాయి)

[illegible] భావించబడుచున్నది గాని, [illegible] అధికారపరిత్యాగ ప్రకటనలేగు గజాపట్టులోనికి ఇజ్రాయిలు సేనలు చొచ్చుకొనివచ్చుటకును గజాపట్టులోని మూడొంతుల కాలువ ప్రాంతమును బ్రిటిషు సేనలు ఆయుధ సరఫరాచేయుట కూడా భావించ మనర్హము.

[illegible] ఐక్యరాజ్య సమితివారు పాలస్తీనాలో తలపెట్టిన [illegible] ప్రకటనలకు యుద్ధ సమాప్తము నిరోధించినప్పటికి ఇజ్రాయిలుకు 40 యుద్ధ విమానములే ఉండెననియు, ఇప్పుడు 114 ఉన్నవనియు, ఈ తప్పు జెకోస్లావాకియా నుండి -బ్రిటిషు విదేశాంగ శాఖవారు ఆరోపణ చేసిరి జెకో స్లావాకియానుండి విమానములు బాంబులూ, విమానయంత్రములు, విడిభాగ పరికరములు, సిరంసలూ, మరి కొన్నిసలు పాలస్తీనాకు తెచ్చెననియు, దారిలో సుమ్య యుగోస్లావియాలో ఎలచి ఈ విమానములు పెట్రోలు బోనీకొనెననియు కూడా చెప్పెరి. యుద్ధ విమానికులు శిక్షణార్థము జెకో స్లావాకియాకు పంపబడినట్లు అరోపించబడెను.

ఆయుధ సరఫరాలపై నిషేధము అసంతృప్తి కరముగా నుండి అరబ్బు రాజ్యములకే నష్టము కలిగించు చున్నదనియు, ఈజిప్టు, జార్డన్ జోర్డనులలో అశాంతి పెచ్చుచున్నదనియు, ఇజ్రాయిలు సేనలు తమ పూర్వపు పరిహద్దులకు తిరిగి పోకుండానే యుద్ధ విరమణ ప్రకటన చేయుట బ్రిటనుకు సమ్మతము కానేరదనియు లండను వర్గములు భావించు చున్నవి.

ట్రాన్స్ జోర్డాన్‌కు బ్రిటన్ సహాయం

(1-వ పేజి తరువాయి)

బ్రిటన్ అరబ్ రాజ్యాలకు అస్త్రశస్త్ర రక్షణ [illegible] పంపుటకు గ్రేట్ చేయ వలసిన ఆయుధాలనుకూడా సప్లై చేయడం లేదు; దీనితో బ్రిటన్‌మీద అరబ్ రాజ్యాలకు అసంతృప్తి నానాటికి ప్రబలిపోవుచున్నది భద్రతామండలి ఉల్లంఘనను ఉల్లంఘించి ఇజ్రాయిల్ సైన్యములు యుద్ధం సాగిస్తూ ఈజిప్టు భూభాగంలోకి కూడా చొచ్చుకొని వెళ్లినట్లు పాలస్తీనానుండి అధికారిత్యాగ వెలువడిన ప్రకటన లండన్ రాజకీయవర్గములలో చాలా ఆందోళన కలుగజేసినది.

బ్రిటనుపై యూదుల ఆరోపణలు

[illegible] జనవరి 6 బ్రిటిష్ సేనలు [illegible] అధికారాలేవు పాలస్తీనా [illegible] ఇజ్రాయిలు [illegible] కలిగించు చున్నవనియు, [illegible] ఇజ్రాయిలు [illegible] ఎల్-అల్ విమాన కేంద్రమునకు [illegible] కొనెడు విమానకేంద్రమునకు [illegible] బాంబర్, ఫైటర్ (యుద్ధ) విమానములు, [illegible] యుద్ధ అంకుశ [illegible] బ్రిటిష్ సేనలు [illegible] చేయుచున్నదనియు, బ్రిటిష్ [illegible] ప్రతినిధులు [illegible] చేయుచున్నవనియు ఒక ఇజ్రాయిలు ప్రతినిధి రోపణలు చేసెను. బ్రిటిష్ సేనలు అరబ్బులకు పోవుచున్న వారిని గురించి కొనసాగాలని కావలసినదని బ్రిటిష్ [illegible]

అమెరికన్ యుద్ధవిమానాల రవాణా

[illegible] జనవరి 6 అమెరికా ప్రభుత్వము [illegible] ఐదు అమెరికన్ యుద్ధ విమానములు, దొంగతనముగా ఈజిప్టుకు రవాణా అవుచుండు, వాటిని అమెరికా ప్రభుత్వాధికారులు నేడు [illegible] పట్టుకొనిరి. [illegible] ఐదు విమానములు కొయ్యపెట్టెలలో బంగీ చేయబడి గుర్తుపట్టి న్యూయార్క్ రేవులో [illegible] ఎగుమతి [illegible] ఐదు విమానములు, బి సి నియా లోని బ్యూటీ ఎయిరు కావలసి ఉండగా, ఈజిప్టుకు దొంగతనముగా రవాణా చేయబడుచున్నట్లు అమెరికన్ అధికారులకు తెలియవచ్చినదని, అమెరికా ప్రభుత్వ అసిస్టెంటు ఎటార్నీ జనరల్ తెలిపెను.

హాలండ్‌తో భారత సంబంధాల విచ్ఛిత్తి?

(1 వ పేజి తరువాయి)

[illegible] డిపార్టుమెంటుకు తెలియ జేశారని "మాంచెస్టర్ గార్డియన్" రాజకీయవిలేఖరి వ్రాస్తున్నాడు.

విలేఖరి ఇంకా ఇలా వ్రాశారు విషయం భద్రతాసమితి ఎదుట నున్నది గనుకనూ, త్వరలోనే భద్రతాసమితి లేక [illegible] ఇండోనీషియా [illegible] ప్రకటించి [illegible] ఆ [illegible] ఆ [illegible] ఇండోనీషియా [illegible] ఇండోనీషియా [illegible] ఇండోనీషియా

వేలం నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

[illegible] గ్రెయిన్స్ స్టాకు డిపోవద్ద [illegible] వేలము [illegible] టకు టెండర్లు

రాయపురంలో 1-2 1949 తేదినుండి అరువు నెలలకరకుగాని, ఈలోగా గ్రెయిన్ సాపు ఆర్డరైనప్పుడు సూచి వేసినయెడల అంత రసుగాని గ్రెయిను సాపు, స్టాకు డిపోవద్ద [illegible] వేలము [illegible] టకు సీలు వేసిన టెండర్లుకోరబడుచున్నవి

టెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను టెండరు ఫారము ఖరీదు రు 1/- మద్రాసు పార్కు టౌనులోని యీరైల్వే పేమాస్టరు అండ్ కాషియర్ వద్ద వెల్లించవలెను.

టెండరు ఫారము ఖరీదుక్రింద చెల్లించిన సొమ్ముకు పేమాస్టరు అండ్ కాషియర్ల యొక్కబదు ఆఫిషియల్ రశీదును చూపించి, దిన సంకరముదారు ఆఫీసునుండి టెండరు దారులు కంట్రాక్టు షరతులు నిబంధనలతో సహా టెండరు ఫారము పొందవచ్చును. టెండరు ఫారము [illegible] మరియొకరికి మార్చుకొనరాదు. దాని ఖరీదు వాపసు చేయబడదు,

భర్తీచేసిన టెండర్లు తీసుకొనుట ఆఖరు గడువు 20-1-49 తేది మధ్యాహ్నం 3 గంటలు.

Dy. General Manager (GS)
5-1-49. Madras.

మందబారిన కాలేయము

వల్ల జబ్బుగాను, పని చేయకుండగాను, నిరాసక్తిగాను వుంటారు.

ప్రతి ఉదయం నూతనోత్సాహంతో లేవండి. పనిచేయుటకు, సంతోషానికి, ధృఢంగా, బలంగా జీవనకళలో కలకలలాడుతూ వుండండి. నిత్యమూ బైల్ పిల్సు సేవిస్తే మీరు కోరే యౌవనశక్తిని, పటుత్వమును అవి ఒసగును. బైల్ పిల్సును డాక్టర్లు పరీక్షించి, అవి అదర్శ ప్రాయమైన బలప్రవర్ధక - విరేచనకారి విళ్లలని ఋజువుచేసిరి. వవి విజయ గల ద్రవ్యములు కలిగి బైల్ పిల్సు, శరీరం లోపల శుభ్రపరిచి మీ లివరును బలమూ, మీ రక్తానికి పరిశుభ్రతా కలిగించును. మీ దార్ఢ్యతకు మీరు గర్విస్తారు మీ బలం ఆశ్చర్యకరంగా వుంటుంది. కేవలము వనస్పతి సంబంధమైన బైల్ పిల్సు మిమ్ములను కాలేయపు దోషములు, అజీర్ణము, చికాకగు తలనొప్పులు, స్థైర్యము, బలహీనత ఇతర జబ్బులనుండి విముక్తునిగ జేయును.

బైల్ పిల్సు యీ రాత్రి నుండియే సేవించ మొదలు పెట్టండి. ఔషధ విక్రేత లందరివద్దను లభించును.

ఏజంట్లు. దాదా అండ్ కో, కె.టి. మదరాసు.

రు 22/8- సెంటర్ సెకండు వాచ్ ఉచితము



అపూర్వమైన రిస్టువాచీలు, క్రొత్తరకపు సైమెంటు, అందమైన ఆకారములు, క్రొత్తమాదిరి, స్విస్‌మేడ్, ప్రతీది 3 ఏళ్లు గ్యారంటీ.

రౌండ్ క్రోంకేసు 18/8, సెంటర్ సెకండ్ 22/8 ఫ్లాట్‌షేపు 4 రాళ్లు క్రోం 23/- చిన్న సైజు 25/- 7 రాళ్లు క్రోం కేసు 27/- రోల్డ్ గోల్డు 38/- 15 రాళ్లు క్రోంకేసు 32/- రోల్డ్‌గోల్డు 58/-

రెక్టాంగ్యులర్ కర్వ్‌టాను (బొమ్మలోమాదిరి) 5 రాళ్ల క్రోం కేసు 30/- రోల్డ్‌గోల్డు 35/- 7 రాళ్ల క్రోంకేసు 37/- రోల్డ్‌గోల్డు 48/- 15 రాళ్ల క్రోం కేసు 52/- రోల్డ్‌గోల్డు 60/- అలారం డైంపీసు 18/- మేలి 22/- పెద్ద 25/- పోస్టేజి అవసరము. 3 రిస్టువాచీలు ఒకసారి తెచ్చువారికి రు 22/8- రిస్టువాచి ఉచితము.

H. DAVID & Co.,
Post Box No. 11424, Calcutta.

మీ అదృష్టము ఉచితము

ఆధ్యాత్మికశక్తిని పరీక్షించి చూడండి

మీ 12 నెలల జీవితఫలితములు పూర్తిగ ఉచితముగ చెప్పబడును. మీరు కోరినది లభించుటకు, కష్టములు తొలగుటకు తగ్గింపు ధరకు గుడ్‌లక్ రింగ్ కూడ పంపబడును. ఏదైనా ఒక పుష్పము పేరు. లేదా ఉత్తరము వ్రాయు కాలము తెలుపుడు. Prof. COMAR
74, G. B Road. Delhi

పోటు:- దాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

నెరసిన వెంట్రుకలు బోగొట్టుకొనండి

రంగుపోకాదు, మా ఆయుర్వేదపరిమళ తైలము మీ నెరసిన జుట్టును, స్వాభావికమైన పట్టు దనముగలదిగా జేసి, మరల నున్నటి తెల్లపడకుండచేయును. మెదడు దౌర్బల్యము, చికాకు, తలనొప్పి మొదలగు వాటిని పోగొట్టును దృష్టి పాటవమును పెంపొందించును. [illegible] లేనిచో, మీ సొమ్ము [illegible] చేయబడు పూచీ. కొద్దిగా నెరసినచో [illegible] రు 2-8-0 ఇంకను చొక్కువగానెరిస్తే 3-8-0 అంత నెరిస్తే 5-0-0

[illegible] PHARMA
No. 132 P O Rajdhanawarr
Hazaribagh

జనవాక్య నిర్ధారణలో గెలుపు మాదే

కాశ్మీర్ కేసరి అబ్దుల్లా ఆత్మ విశ్వాసం

శ్రీనగరు, జనవరి 5. జమ్మూ కాశ్మీర్ సంస్థాన ప్రతినిధ్యమును తేల్చుటకై జరగబోవు జనవాక్య నిర్ధారణలో భారతదేశ రాజ్యాంగ నియమాలకు అనుకూలముగా జమ్మూ కాశ్మీర్ జాతీయ మహాసభ గెల్చి తీరుతుందని షేఖ్ అబ్దుల్లా ధీమా వెలిబుచ్చారు. కాశ్మీర్ ప్రధాని షేఖ్ అబ్దుల్లా పాత్నా అనే గ్రామములో ఒక బహిరంగసభలందు ఉపన్యసించుచూ ప్రకటించెను. పాత్నా గ్రామము జమ్మూకు 16 మైళ్ళ దూరములో నున్నది. పాకిస్థానీ దుండగులు యీ గ్రామము మీద ఆర్తిగా స్వాధీనము చేసి వైచిరి. ఇయితా అతి స్వల్పకాలం లోనే గ్రామమును మాతృసంస్థకు అప్పగించవలసి వచ్చెను. జమ్మూరాష్ట్రములో క్షత్రియులు క్షత్రియేతర ప్రాంతములలో కాశ్మీర్ ప్రధాని పేలకాలపర్యటన సాగించుచుండగనే యీగ్రామము మనకు వచ్చెను. గ్రామస్థులనుద్దేశించి ఉపన్యసించుచూ కాశ్మీర్ కేసరి అబ్దుల్లా యిట్లనెను. "జనవాక్య నిర్ధారణలో మనమే గెలిచెదము. మన ఆశయము, సహేతుకమైనది మనము ధర్మమార్గమునే అనుసరించెదము. సంస్థానములో 40 లక్షల ప్రజలకు ప్రయోజనకరముగా ఉండే మార్గమునే మనము యెంచుకొనవలెను. ఈమార్గము, హిందువులు, సిక్కులు, ముస్లింలు శాంతి యుతముగా జీవించుటకు అనువైన పరిస్థితులను కల్పించుటకుగా గూడ నుండవలెను. మనం మనభవిష్యత్తునేగాదు, భావిసౌభాగ్యమును గూడా నిర్ణయించుకోవలెను.

"మీరు తప్పుడువిధముగా వోటు చేసినట్లైన, ఒక మీరేగాదు, మీభావిసంతతి గూడా బాధపడవలసివచ్చును. పీటింగులో సైన్యములు మీకుసహాయపడజాలవు." సంపూర్ణమైన మతసామరస్యముండవలెనని అబ్దుల్లా విజ్ఞప్తిచేసెను.

ఆసియా క్రికెట్ సమావేశ నిర్ణయాలు

కలకత్తా, జనవరి 5: ఆసియాఖండ క్రికెట్ సమావేశమును నేడు ఇచ్చట పశ్చిమబెంగాల్ ప్రధాని డా॥ బి. సి. రాయ్‌గారు ప్రారంభించిరి. ఇండియా, పాకిస్థాన్, సింహళ, బర్మా, మలయా ప్రతినిధులు పాల్గొనిరి. ఈదేశము లన్నిటిలోనూ క్రికెట్ ఆటను అభివృద్ధిచేయు నిమయమై సమావేశమున ప్రధాన నిర్ణయములు చేయబడెను. క్రికెట్ కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు ఎ. ఎస్. డీమెల్లోగారి ద్వారా భారతదేశము ఈ పని ఏర్పాట్లకు బాధ్యతవహించెను. డీమెల్లోగారు యీ సభకు అధ్యక్షతవహించిరి. హైదరాబాదు వివిధదేశముల పుణ్య అతిథన్నిహితమైన క్రికెట్ సంబంధములను ఏర్పరచుటకు పక్షకమును సభ్యులు చర్చించిరి. ప్రతి సంవత్సరము ఈ దేశముల మధ్య క్రికెట్ పోటీలు జరుపవలెనను ప్రతిపాదన ఉపసంహరింపబడెను. ఇంపీరియల్ క్రికెట్ సంఘకార్యక్రమము ననుసరించుటకై తీర్మానించిరి.

1949 లో పాకిస్థాన్ జట్టు సింహళ మునకు, (ఇదే సందర్భమున బొంబాయి, మద్రాసు నగరములలో ఒకచోటొకటి ఆట ఆడవచ్చును); 1949-50 లో సింహళపు జట్టు ఇండియా పాకిస్థాన్లకు, 1950-51 లో భారతదేశపుజట్టు పాకిస్థానకు, మలయా జట్టు సింహళానికి; 1951-52 లో పాకిస్థాన్ జట్టు భారతదేశానికి 1952 లో సింహళపు జట్టు మలయాకు వస్తుపలెనని తీర్మానించిరి.

ఇటలీలో భూకంపం

రోమ్, జనవరి 5. రోమ్‌కు ఉత్తరంగా ఉన్న సిసిలీ ప్రాంతంలో ఒక భూకంపం వచ్చినదనీ, బాధితుల అనేకుటుంబాల ఇళ్లు కూలిపోయి, ఇద్దరు వ్యక్తులు మరణించిరనీ నేటిరాత్రి ఒక వార్త చిన్నది. ఈ ప్రాంతమంతటిలోనూ రిహార్సలిటి అనేగ్రామం విశేషనష్టానికి గురిఅయినది. గ్రామంలో గల ఇళ్ళలో 100-కు 95 కంటులు దెబ్బతిన్నవి.

బోటు ప్రమాదములో 150 మంది మరణం

పాంఘాం, జనవరి 5: ఉత్తరదేశకూంగ్ రాష్ట్రములోని హుంగోపట్టణము నుండి పాంఘాంకు సరిలో ప్రయాణము చేయుచున్న ఒక మోటారుబోటు మునిగిపోవుటచే 150 మంది ప్రయాణీకులు మరణించిరి. పాంఘాంకు నైరృతిదిశన వూసుంగ్ అనే చోట గల బోటు ప్రమాదము ఇంతవిధంగా జరుగుటకు ఎక్కువైన కారణములలో ఒకటి తలక్రిందులైనది.

పరిధిపైన చలిబాధలు తాళక 14 మంది గతరాత్రి ఇచ్చటి మరణించిరి. వీరిలో ఏడుగురు వాడో ఒక విద్యార్థియును కూడ కలడు. ఈ [illegible] ఎక్కువమంది పసిపిల్లలు.

దేశంలో వివిధ ప్రాంతాలకు రేడియో స్టేషన్లు

మంత్రి దివాకర్‌గారి ప్రకటన

బొంబాయి, జనవరి 5. కొద్దిసేపట్లోగా మరికొన్ని ప్రాంతాలకు రేడియోస్టేషన్లు ఏర్పాటుచేయనున్నట్లు బ్రాడ్‌కాస్టింగ్, సమాచార శాఖా ఉప మంత్రి శ్రీ ఆర్. సి. దివాకర్ నేడిక్కడ సూచించెను.

ధాన్యపు ప్రాంతి ప్రజలలోనుండి లక్షల కొద్దీ వరలో ఒక్క స్టేషనుకు స్థానంగుటకు ప్రభుత్వము ఎన్నుకొనియుండినదని, అమ్మకపు భాగాను, కాలికట్‌లలో కూడ స్టేషన్లు స్థాపించవలెనని ఆలోచనలు జరుగుచున్నవనీ, బహుశా ఇవి ఈ మార్చిసెల్లో ఏర్పాటు కావచ్చునని కూడా దివాకర్ అన్నాడు.

మహారాష్ట్ర కార్మిక సంఘము వారిచ్చిన గమ్యాన్ని సభలో మాట్లాడుచు, ఆయన ఆ సంఘాన్ని కక్షుడు [illegible] పేరిన మాటలు సూచించెను.

"పూనాలో కూడ స్టేషను పెట్టవలెనను ప్రార్థన సూచన బాగానే ఉన్నది. నేను సూచన పై ఏ నిర్ణయమునకూ రాలేదు గాని దీని విషయమై ఆలోచించెదను. మరాఠీ భాషలో కార్యక్రమ మెక్కువ చేయవలెనని ప్రజలు, పత్రికలు చేయు వాదమును నేను గమనించుచునే యున్నాను. అవసరాలకు తగినట్లుగా కార్యక్రమములను ఏర్పరచు ప్రయత్నములు తప్పక చేయబడును. కాని మీరు ఇరుగు పొరుగు భాషలను పరాయి భాషలుగా పరిగణింపరాదు. పట్టికను బట్టి, చరిత్రను బట్టి అవి అన్నీ భారతీయ భాషలే ఇంగ్లీషునకు మన కార్య క్రమములలో విపరీతమైన ప్రాధాన్యతల ఇవ్వబడుచున్నదని నేనొప్పుకొందును"

బ్రాడ్ కాస్టింగు కేంద్ర ప్రభుత్వపు అధికార మందున్నది గనుక దేశ మందలి రేడియోస్టేషన్లన్నిటినీ ప్రభుత్వము త్వరలో స్వాధీన పరచుకొనునని దివాకర్ అన్నాడు. బరోడాస్టేషను స్వాధీన పరుపబడినది. మైసూరు స్టేషనుకూడ త్వరలో ఆలిండియా రేడియోలో భాగమై పొగలదు. మైసూరు స్టేషను శక్తివంతము కాకపోవుటచే, దాని సభ్యత్వ చేసి బెంగళూరుకు మార్చుదురు. కన్నడుల కప్పుడు సమీపములో రేడియోస్టేషను ఉండగలదు.

కాబూలీవారిపై నిర్బంధములసడలింపు

భారతప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 5. ఇండియాలో వడ్డీ, వర్తక వ్యాపారములు చేసికొను కాబూలీవారిపై (అఫ్ఘానులపై) ఇటీవల ఏర్పరచబడిన నిర్బంధములను సడలించుచు ఇండియా ప్రభుత్వము నూతన ప్రకటన చేసెను. ఆఫ్ఘనిస్తాను ఇండియాలో స్నేహసంబంధముల ననుసరించి ఈ ప్రకటన జరిగెను. కాబూలీలు ఇండియానువదలి పోవలెనని జారీచేయబడిన ఆజ్ఞాపనలు ఉపసంహరించబడినవి. జైళ్లలో పోగొనినవారు ఉండిపోవచ్చును. వారిపై విచారణలు విచారించబడును. ఇండియా ప్రభుత్వ ఆజ్ఞలనుసరించి స్వదేశమునకు తిరిగిపోయినవారు ఈ క్రింది నిబంధనల ననుసరించి 6 మాసములలోగా ఇండియాకు తిరిగివచ్చును కాబూలులోని ఇండియారాయబారి వీరికి కాలపరిమితిగల వలసపత్రములను ఇచ్చును. (1) ఇండియాకు తిరిగి వచ్చు కాబూలీలు ఇండియాలో తమ పనులు పూర్తికాలేదని, తాము స్వయముగా చూచుకొనినగాని పూర్తికావని నిరూపించవలెను. (2) తాము కొత్తవ్యాపారములు సాగించదలచుటలేదని ప్రకటించవలెను; తమ కాలపరిమితిదాటి, ఇండియా ప్రభుత్వానుమతితో లేక్క, ఇండియాలో ఉండిపోరాదు (3) తమ ఆర్థిక స్థితిని రుజువుచేసికొనవలెను. (4) దుశ్చర్యల ఫలితముగా ఇండియానుండి పంపబడినవారై ఉండరాదు

భారతదేశములోనుండి పాస్ పోర్టు విజాలులేకుండా ఉన్న కాబూలీలు శీఘ్రగతి 28 లోగా వాటిని పొంద వలెను. నోటీసు ప్రచురించిన కాబూలీల కేసులను మార్చి 31 అనంతరము ఇండియా ప్రభుత్వమువారు విచారించి, వారిలో ఇండియాలో ఉండదగిన వారెవరో, వారు ఎంతకాలము ఉండవచ్చునో నిర్ణయించగలరు.

ఒంగోలు, జనవరి 1. ఇటీవల యీపట్టణంలో స్థాపితమైన శ్రీ బాలాజీ గో సంరక్షణశాలకు కూరాటి సుబ్బయ్య సమాచారం [illegible] (క్రొత్త పల్లం) 4 [illegible] , [illegible] గారు (ఒంగోలు) [illegible] ఆవులు [illegible] జరిగింది.

కంచికచర్ల [illegible] ఈ సంవత్సరము [illegible] కోసం [illegible]

దేశముల ప్రాతినిధ్య సంఘం రద్దు

ప్రభుత్వవిధానం స్పష్టం కావాలని హెచ్చరిక

ట్రిబోలీయా, జనవరి 5. ఆఫ్రికన్ ప్రజల యెడ, ఎయ్ విధానమేదో సుస్పష్టముగా నిశ్చయముగా ప్రభుత్వము ప్రకటించవలెనని, ఆఫ్రికన్ ప్రజాప్రతినిధి సమితి సమావేశంలో [illegible] సమితిలో 1సుగురు నామినేటెడ్ సభ్యులు, 12 మంది ఎన్నికయైన సభ్యులు, ఉన్నారు. ప్రభుత్వము తమ పెట్టిన శాసనముల వల్ల, ఆఫ్రికన్ ప్రజలకు కలిగిన అనర్థములను గణించి [illegible] యీ సమితి [illegible]

ఈ సమితిని డాక్టర్ మాలన్ ప్రభుత్వం రద్దుచేయ దుచిన్నట్లు, ఆఫ్రికన్ ప్రజాప్రతినిధి సహాయ కార్యదర్శి చేసిన ప్రకటనకు సమాధానముగా, సమితి పై కార్యక్రమాలు కొనెను. రాజకీయ రంగములో ఆఫ్రికన్లకు స్థానము లేకుండా చేయుట ప్రభుత్వ సంకల్పమైనట్లు స్పష్టముగా తెలియుచున్నదని, దక్షిణాఫ్రికా పురోగామి పార్టీ యు గా తిరోమార్గమున నడుచుచున్నదని, ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆల్బ్రెడ్ జుమా ప్రకటించెను

ఆఫ్రికన్ ప్రజాప్రతినిధి సమితిని రద్దు చేయుట ద్వారా, ఆఫ్రికన్ ప్రజాభిప్రాయమును ప్రభుత్వం తొక్కి వేయునని, జుమా అనెను.

మైసూరు ఏనుగులకు నెహ్రూ నామకరణం

బెంగుళూరు, జనవరి 5. ఇటీవల పండిత జవహర్‌లాలు నెహ్రూ గారు మైసూరు సంస్థానమునకు విచ్చేసినప్పుడు కొన్ని అడవి ఏనుగులను వేటక్షేత్రాలలో పట్టుకొనిరి. ఆ రెండు ఏనుగులకు శ్రేష్ఠ ఏనుగుపెట్ట లెనో తెలియజేయవలసినదిగా మైసూరు ప్రధాని కె. సి. రెడ్డిగారు జవహర్‌లాలుగారికి వ్రాసిరి. ఒక ఏనుగకు నగరాజు అనిన్ని, రెండవదానికి జయమంగళం అనిన్ని నామకరణము చేయవలెనని నెహ్రూగారు సూచించిరి. ఆ రెండింటిలో నగరాజు పేరు తమ కెక్కువ యిష్టమైనదని సూచించిరి. ఆ ప్రకారంగానే ఆ రెండు ఏనుగులకు నామకరణము చేయబడెను

మైసూరు విచ్చేసినప్పుడు తమకు సంస్థానప్రభుత్వము చేసిన మర్యాదలకు తాము కృతజ్ఞులమని పండిత జవహర్‌లాలు నెహ్రూగారు కె. సి. రెడ్డిగారికి వ్రాసిరి.

నిరోహా సంస్థానంబొంబాయి ప్రభుత్వమునకు ఒప్పగింత

న్యూఢిల్లీ, జనవరి 6 నిరోహా సంస్థాన పరిపాలనను ఒప్పగింత చేసుకొనవలసినదిగా కేంద్రప్రభుత్వము బొంబాయి ప్రభుత్వమునకు ఆదేశము పంపినది.

నిరోహా ఉదయపురమునకు నైరుతిగా నున్న చిన్న సంస్థానము; 2,34,000 జనాభా యున్నది. ఆబూ పర్వతశిఖరి ఈ సంస్థానమునందే యున్నది. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా బొంబాయి ప్రభుత్వము ఈ పరిపాలనను సాగింపనిలదు.

న్యాయపరిపాలన విచారణశాఖల విభజన

ప్రస్తుతం జరగదు

మదరాసు, జనవరి 5. న్యాయపరిపాలన, న్యాయవిచారణశాఖలు రెండింటిని విభజించే ఆలోచన ప్రస్తుతానికి మదరాసు ప్రభుత్వంవారు నిలిపివేసినట్లు తెలియుచున్నది. ఇందు నిమిత్తమయి పెద్దిటేరియట్‌లో నియమించిన ప్రత్యేక సెక్షను జనవరి 1 తేదీనుండి రద్దుచేయబడినది. ఈ విధముగ జరుగుననే ఆశతో నిలియుంచిన పనులన్ని పూర్తిచేసేమని, వివిధశాఖాధికారులకు ప్రభుత్వం వారు ఉత్తరువులనిచ్చినట్లు తెలియుచున్నది

గాంధీజీ ఆంధ్రహరిజన సంఘం

శ్రీ కొమ్మరాఘనయ్యగారి అధ్యక్షతన 1 వ తేదీ జరిగిన సభలో పైసంఘమునకు నూతన కార్యకర్తగా యీదుగురు వారు ఎన్నుకొనబడిరి- శ్రీ నిప్పట్ల రోశయ్యగారు, అధ్యక్షులు. నూరుపోసుసుబ్బయ్య, కార్యదర్శి రామచంద్రమూర్తిగార్లు ఉపాధ్యక్షులు. [illegible] పరిరక్షకులు, ప్రధానకార్యదర్శి కలపాల మునిస్వామి, ఎల్. పి. నరశింహులు సహాయకార్యదర్శులు, వన్నెగాళుపులు కోశాధికారి. కనుమూరి దుర్గాప్రసాదుగారు, ఆర్గనైజరు.

శానిటరీ ఇనస్పెక్టరుల సభ

[illegible] 4 గం [illegible] కలు కాలేజి యందు చన్నగాష్ట్రి పంచాయతీ గోల్డ్ మెడలిస్టు ఇనస్పెక్టరుల సభ జరుగు [illegible] గారు [illegible] ఇచ్చి సత్కరించిరి.

పంతులబలి నిషేధ శాసనం అవసరం

తెనాలిలో చంద్రమౌళిగారికి విన్నపము

తెనాలి, జనవరి 3. స్థానికసంస్థల మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు గుంటూరుజిల్లాలోని పల్నాడు, వినుకొండ, నర్సారావుపేట, బాపట్ల, లేపల్లి తాలూకాల సంచార కార్యక్రమము ముగించుకొని మొన్న నిచ్చటికి వచ్చిరి. మునిసిపల్ రహదారి బంగళాలో స్థానికాధికారులతో, మిత్రులతోను తదితర పౌరప్రముఖులతోను సంప్రదించిరి. రాత్రి మంత్రిగారి గౌరవార్థం ఆంధ్రరాష్ట్ర జీవరక్షణ సంఘ ప్రధాన కార్యదర్శి హెచ్. భీమరావుగారు విందుగావించిరి పట్టణ ప్రముఖులు అనేకులు పాల్గొనిరి. విందు అనంతరం భీమరావుగారు మంత్రి చంద్రమౌళిగారిని పుష్పమాలాలంకృతులచేసి, తెవులిపేటలో జరుగు జంతుబలిని నిషేధించు శాసనము గావింపుడని కోరిరి మంత్రిగారు అట్టి సహాయము గావింతుమని వాగ్దానము గావించిరి అనంతరం మంత్రిగారు మదరాసునకు వెళ్లిరి. (స్వ. వి.)

తెనాలి బట్టల కార్మిక సహకార సంఘ తృతీయ వార్షికోత్సవము జనవరి 2 న శ్రీ పూటుకూరి ఉపేంద్రనస్తగారి అధ్యక్షతన జరిగినది. ఆలపాటి సాంబశివరావుగారు సభను ప్రారంభించిరి. దేసు వెంకట సుబ్బారావుగారు కార్యదర్శి నివేదిక జదివిరి అనేకమంది సహకారులకు యజమానులకు వుండవలసిన సౌహార్దస్యాన్ని గురించి మాట్లాడిరి సభకు అసిస్టెంటు లేబరు ఆఫీసరుగారుసూడ వచ్చిరి. మహాత్ముని మరణమునకు తమ సంతాపమును జూపుచు తీర్మానించిన పిదప అధ్యక్షుడుగ గుర్లిలం శేషాచలం, ప్రధాన కార్యదర్శిగ బాలిశెట్టి శ్రీరామమూర్తిగార్లు ఎన్నుకోబడిరి.

గుంటూరు జిల్లా ఉపాధ్యాయ పండిత పరిషత్తు సమావేశము

తెనాలి, జనవరి 1.

గుంటూరు జిల్లా ఉపాధ్యాయ పండిత పరిషత్తు 10 వ సమావేశము డిసెంబరు 27 న తెనాలిలో పరుచూరు వంకయ్యగారి అధ్యక్షతన జరిగెను. ప్రభుత్వమువారు ప్రాంతీయభాషకు ప్రాధాన్యము నొసగి, తద్వారా జాతీయాభ్యుదయమునకుపయోగపడు మెనరించుచున్నందుకు సంతోషమనీ, ప్రభుత్వమువారి కృషి పండితుల క్రమాభివృద్ధికి సహాయపడుటలేదని, దేశమున ఆంగ్లభాషను పరిమితము చేయబూనిన ప్రభుత్వము పండితుల కాంగ్లభాషతో సంబంధమును పెట్టుటలో గల ఉచితజ్ఞత తెలియుట లేదని కుప్పాల రాజయ్యగారు ఉపన్యసించిరి. అధ్యక్షుడు ఉపన్యసించుచు ఈ పరిషత్తు ఆందోళన ఫలితముగనే పంక్షితులకు క్రొత్త స్కేళ్ళు వచ్చినవని హిందీ పండితుల విషయమును ప్రభుత్వమువారు ఉదాసీనముగ నుండిరని, వారిని గూడా మిగిలిన పండితులతో సమానముగా మాడవలయునని కోరిరి. ప్రభుత్వం సంస్కృత భాషకు గూడ్ తగిన ప్రాముఖ్యత నీయవలెనని ఉపాధ్యాయ, పండితులలో భేదముచూపించకుండా అందరికి యల్ టి. స్కేలు యివ్వవలెనని, సంస్కృతభాషను రెండవ భాషగా హిందీని మూడవభాషగా జేయవలెనని, ప్రభుత్వమును కోరుచు తీర్మానించిరి. రాష్ట్ర ఉపాధ్యాయపండిత పరిషత్తులో యెట్టి భేదములు లేకుండా, అందరిని కూడగట్టుకొని పరిషత్తు అభివృద్ధికి పాటుపడవలెనని సభ్యులందరిని కోరడమైనది.

క్రొత్త సంవత్సరమునకు అధ్యక్షుడుగ యార్లగడ్డ వంకటసుబ్బారావు, కార్యదర్శిగ కల్పాల రామయ్యగార్లను ఎన్నుకొనిరి.

వల్లభజోస్యుల సుబ్బరావుగారికి తేనీటి విందు

గుంటూరు, జనవరి 3. స్థానిక హిందూ కళాశాల ప్రిన్సిపాల్ వి. సుబ్బరావుగారికి నిన్న కొందరు పెద్దలు తేనీటి విందులు చేసిరి. ఆ సందర్భమున ఆన్నం రాజు సీతాపతిరావుగారి అధ్యక్షతన జరిగిన సభలో, సుబ్బరావుగారిని ప్రశంసించుచు, వారిని శాశ్వత ప్రిన్సిపల్‌గా యుంచ లెనని దివాకరుని లక్ష్మీనారాయణ, పి. వి. సుబ్బరావు, బి. పుల్లారావు, యం. వి. రామమూర్తి, జానూరు కవి తదితరులు ఉపన్యసించిరి. శ్రీ సుబ్బరావుగారు ఉచితరీతిని జవాబుసంగిరి.

పండిత సత్కారము

తిరుపతి, జనవరి 3. కవితాసమితివారు నిన్న శ్రీపరస్తు రామానుజస్వామివారి అధ్యక్షతన సభజరిపి, కవితిలక, కాంచనపల్లి కనకమ్మగారికి, ఆంధ్రకళాప్రపూర్ణ పట్టము ఒయదు, శతావధాని మధు శ్రీ కాశీకృష్ణాచార్యులవారికి విద్వద్గజాలువా ఇచ్చి సత్కరించిరి.

శ్రీ కృష్ణాచార్లుగారు సంస్కృతభాష ప్రాశస్త్యమునుగూర్చి ఉపన్యసించిరి.

మహామహోపాధ్యాయ అనంత కృష్ణశాస్త్రిగారు

తిరుపతి, జనవరి 3. [illegible] కళాశాల విశ్వవిద్యాలయములో సంస్కృతాచార్యులుగ నుండిన మహామహోపాధ్యాయ ఎల్. ఎస్. అనంతకృష్ణశాస్త్రిగారు, ఈ నెల జనవరి 21 న పూర్వరోజు జరుగు జరి సంస్కృతుల విద్యాసభలు అధ్యక్షతన సంస్కృతమునస్నాతకోపన్యాసము చేసెదరు.

విజయవాడ బాప్టిస్టుపాలెం యూత్ కులు జనవరి 1-న సమావేశమై యంగ్ సోషలిస్టు లీగను స్థాపించుకొనిరి గంగిపోపు సోలమన్, లిక్‌జాన్, కటికల బెంజిమన్ గార్లను కార్యకర్తలుగా ఎన్నుకొనిరి. అల్పాహారవిందుతో సమావేశము ముగిసెను.

— [illegible] జనవరి 2 న [illegible] జన కాంగ్రెసు కమిటీ ఏర్పాటు చేయబడెను అధ్యక్షుడుగ యెలిశెట్టి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా [illegible] కృష్ణమూర్తి ఎన్నుకొనబడిరి

నగరన్న పేట చేనేత పనివారి ఇబ్బందులు

నర్సన్నపేట, జనవరి 3. ఈ పట్టణంలోని చేనేత పనివారలకు గడ రెండు నెలలుండి నూలు సరఫరా కాక జీవనభృతి లేకుండా ఉన్నారు. దినవలస వారి కుటుంబములు ఆహారంలేక దుర్భరయాతన లనుభవించుచున్నవి సంక్రాంతి కివ్వబడిన నూలు పంపకం జరిగాలేదు. కాబట్టి ప్రభుత్వం తిను చర్య తీసుకొని యీ పట్టణంలోని చేనేత పనివారికి నూలు సరిగా సరఫరా అగునట్లు చేయవలసిందు కోరుచున్నాను. అని చల్లా బసవరాజుగారు వ్రాసిరి.

పంచాయతీ బోర్డులు

గుంటూరుజిల్లాలో ఉప్పలపాడు పంచాయతీబోర్డు అధ్యక్షుడు [illegible] వారు తొలగించిరి.

నెల్లూరుజిల్లాలో అత్తిగారు పంచాయతీబోర్డు ప్రభుత్వంవారు గతాదిరపు రద్దుచేసిరి.

పసిపాపలకు అతిశ్రేష్ఠమైన ఆహారము
సెలెక్ట్ బ్రాండ్
మోగదు పూర్తిగాఉండే తీయటి గడ్డ పాలు
పంపిణీదారులు
వెస్ట్ అండ్ కో. లిమిటెడ్ మదరాసు
వాజాదా పిక్కి కేంద్రీకరింపబడ్డ సత్తువగల శుభ్రమైన ఆవుపాలు అని పూచీ నిస్తున్నాము

మలేరియా, ఇన్‌ఫ్లూయంజా, తదితర జ్వరము లన్నిటికని
బాట్లివాలా ఏగ్ మిక్‌స్చర్ మరియు మాత్రలు
వాడుడు. ఐ. ఎం. ఎస్. ఆర్డరుపై ఏర్పాటుచేయబడినది. కెమిస్టులవద్దను, నడుకుండుకాలు మంలోను దొరకును. పోర్ పెలింగ్ ఏజంట్లు:—
P. M. PATNI & Co. PRINCESS STREET BOMBAY 5. Tel. Add. Licature



మద్రాసు స్టాకిస్టులు:- ఎం. సి. దలాల్, 100, వైనియప్పనాయక్ విధి, జి. టి. మద్రాసు. కార్ అండ్ కో. 2 తంబు చెట్టివీధి, మద్రాసు 1.



మీ సొమ్ముకు సాలిగూళ్లు

మీసొమ్ముకు తన గూళ్లలోకిలాగుకొంటూఉన్న పాలీసు ఉన్నాడని మీకు తెలుసునా? అతడేలా పాలుఅర్జించేవ్యాపారి. పరకులుస్వల్పముగా మాత్రమే ఉన్నాయనే సంగతిని కనిపెట్టి తన ధరలను అతడు హెచ్చిస్తున్నాడు; తరచుగా మీకుఅవసరములేని సరుకులను వాటివిలువకు మీరిన ధరలకు అంటగడుతున్నాడు. మీకు మోసపుచ్చుచున్నాడు. పట్టపోయేది మీరే.

కాని మీరు వివేకవంతులైతే అతడు వసూలుపెట్టుకొనుచున్నట్లు పన్నిటిని మీరు తాత్కాలికంగా ఆపివేయగలరు - ఇందువలన మీకు మీఆదాయపురాబడిని నిల్వచేసుకొనుటయే కాకుండా దురాశాపరవ్యాపారి తన సరుకులను తక్కువ ధరలకు అమ్మేటట్లు చేసివలదాతాడు. ధరలు తగ్గేదరకు మీరు చేదియున్నయెడల మీసొమ్ము పెలుపడకుండ అవుతుంది ఈలోగా మీనిల్వపైకమును వేల్వేరు రకముల గవర్నమెంటు సెక్యూరిటీలలో పెట్టి వేసుకోండి. ఇందువల్ల మీరు మీ మూలధనమును భద్రముగా కాపాడుకొనుటయే కాకుండా మంచి వడ్డీని కూడా సంపాదిస్తారు

చేసవల్ పేవింగ్సు పత్రికలపైన మీ సొమ్మును పెట్టండి. మీరు వీటిని చదువు, వీడు, పన్నెండుసంవత్సరాల తరిహాలలో తీసుకుంటే ఇవి పరిపక్వమైన పిమ్మట వీటిమీద వరుసగా 3½%, 3¾%; 4 1/8% వడ్డీ మీకు వస్తుంది.

ఇతర గవర్నమెంటు సెక్యూరిటీలలోను, పోస్టు ఆఫీస్ అండ